ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
మంగళవారం 25, మార్చి 2025 | 16 పేజీలు



# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

9వ పేజీలో...



# పూర్తి స్థాయిలో.. అమలుకాని.. హామీ

| జిల్లాలో సాగు విస్తీర్ణం | సాగు చేసే రైతుల సంఖ్య | రుణమాఫీ పొందిన రైతులు |
|---|---|---|
| 73,1324 | 35,1592 | 1,33,035 |

| రుణమాఫీ పొందని రైతులు | రుణమాఫీకి విడుదల చేసిన నిధులు |
|---|---|
| 1,99,552 | రూ.921కోట్లు |

ఇంకా రుణమాఫీకి రావాల్సిన నిధులు : రూ.1,380కోట్లు

ఇంకా రుణమాఫీ కాకుండానే అయిందంటున్న మంత్రి

రుణమాఫీ కావాల్సింది రూ.1380 కోట్లు

రుణమాఫీ పొందాల్సిన రైతులు 1లక్ష 99వేల మంది

అన్నదాతలందరికి రూ.2లక్షల లోపు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చిన ప్రభుత్వం నిలబెట్టుకోలేకపోయింది. ఖమ్మంలో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో సిఎం రేవంత్‌రెడ్డి,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులు సాక్షిగా రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ జిల్లాలో 50శాతానికి మించి రుణమాఫీ జరగలేదు. రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న రైతులకు ప్రభుత్వం మొండిచేయ్యి చూపింది. జిల్లాలో 7.31లక్షల ఎకరాల్లో 3.51లక్షల మంది వివిధ రకాల పంటలను సాగుచేస్తున్నారు. వారిలో 2లక్షల రుణమాఫీ కేవలం 1.33లక్షల మందికి మాత్రమే రూ.921కోట్ల రుణమాఫీ జరిగింది. జిల్లాలో ఇంకా 1లక్ష 99 వేల మంది రైతులు ఉన్నారు. వారికి ఇంకా రూ.1380కోట్ల నిధులు విడుదల చేయాల్సి ఉంది. ఇంత భారీ మొత్తంలో రైతులకు రుణమాఫీ ఇవ్వాల్సి ఉండగా ప్రభుత్వం సోమవారం జరిగిన అసెంబ్లీ సాక్షిగా రూ.2లక్షల లోపు రుణాలు పొందిన మాఫీ చేసినట్లు ప్రకటించడం పట్ల రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

16లో..



వార్త ఎఫెక్ట్

# ప్రయివేట్ ఆస్పత్రులకు.. వైద్య శాఖ హెచ్చరికలు

లిఫ్టులు, ఫైర్ సేఫ్టీల పనితీరుపై ఆస్పత్రులకు సర్కులర్ జారీ

వార్త కథనానికి స్పందించిన వైద్యఆరోగ్యశాఖ

ఖమ్మం ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేట్ ఆస్పత్రుల పనితీరుపై జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఎట్టకేలకు కొరఢా ఝులిపించే పనిలో నిమగ్నమైంది. వార్త దినపత్రికలో సోమవారం "దారితప్పిన వైద్యఆరోగ్యశాఖ" గాలికి వదిలిన అడ్మినిస్టేషన్ వసూళ్లపైనే దృష్టంతా అనే కథనాన్ని ప్రముఖంగా ప్రచురించిన కథనానికి డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బి.కళావతిపై

16వ పేజీలో...



# కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు బిల్లుకు.. ఆమోదం

- అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి శ్రీధర్‌బాబు
- పట్టుబట్టి కార్పొరేషన్ సాధించిన కూనంనేని

కొత్తగూడెం, మార్చి 24 - ప్రభాతవార్త:

కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీతోపాటు సుజాతనగర్ మండల పరిధిలోని ఏడు గ్రామపంచాయతీలు కలుపుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం లభించింది. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఈమేరకు రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు. కార్పొరేషన్ ఏర్పాటు బిల్లుకు ఆమోదం తెలపడంతో కొత్తగూడెం శాసనసభ

6వ పేజీలో...

## ఆకతాయిల ఆగడాలపై ప్రత్యేక నిఘా

### -షీటీంలు ప్రజలకు అందుబాటులో ఉండాలి

### -జిల్లా ఎస్పీ సుధీర్‌రాంనాథ్‌కేకన్

*మహబూబాబాద్ టౌన్,మార్చి24,(ప్రభాతవార్త):*

మహిళల భద్రతకు ప్రతిష్ఠాత్మకంగా షీ టీం పనిచేస్తుందని, ఆకతాయిల ఆగడాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ సుధీర్‌రాంనాథ్‌కేకన్ తెలిపారు. సోమవారం షీటీం కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ కళాశాలలు, పాఠశాలల్లో చదివే విద్యార్థినిలు, మహిళలకు భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్‌లు ఆకతాయిల ఆగడాలకు అడ్డుకట్ట వేస్తున్నాయన్నారు. రద్దీ ప్రాంతాల్లో ఉంటూ షీ టీమ్‌లు ఆకతాయిలకు చెక్ పెడుతున్నారన్నారు. ప్రస్తుత తరుణంలో మహిళలు అన్ని రంగాల్లో పోటీపడి పనిచేస్తూ ఆయా రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధిస్తున్నారని అలాంటి వారికి షీ టీమ్ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. తమకు వచ్చిన పిర్యాదులను స్వీకరిస్తూ ఆకతాయిల ఆగడాలపై వీడియో రికార్డు చేయడంతో పాటు కొన్ని సందర్భాల్లో కేసులు సైతం నమోదు చేస్తున్నారన్నారు. ఆకతాయిలు వెంటపడి వేదిస్తుండడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తిస్తే డయల్ 100, 112తో పాటు వాట్సప్ నెంబర్ 8712656935 నెంబర్‌లను సంప్రదించాలన్నారు. జిల్లా పరిధిలో పోలీస్ స్టేషన్‌లలో మహిళల రక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పాఠశాలలు, కళాశాలల వద్ద షీ టీం ఫోన్ నెంబర్లు తెలిసేలా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆకతాయిల వేదింపులపై పిర్యాదు చేసేందుకు నిర్భయంగా ముందుకు రావాలని పిర్యాదు ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.



## అవగాహనతోనే క్షయవ్యాధిని నిర్మూలించగలం

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*

క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..అవగాహనతోనే క్షయ వ్యాధిని నిర్మూలించ గలమని తెలిపారు. సంక్రమిత వ్యాధుల్లో క్షయ ఒకటని, నిరక్ష్య చేస్తే ప్రాణాలను హరించేస్తుందని తెలిపారు. మైకో బ్యాక్టీరియా క్రిమి వల్ల ట్యూబర్క్యులోసిస్ (క్షయ) వ్యాపిస్తుందని, ప్రతి లక్ష మందిలో 206 మంది దీని బారిన పడుతున్నారన్నారు. వ్యాధి సోకిన వారు క్రమం తప్పకుండా ఆరు నెలలు మందులు వాడితే పూర్తిగా నయమవుతుందని, వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకోవాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి క్షయ బాధితులను గుర్తిస్తున్నారని తెలిపారు. వ్యాధిగ్రస్తులు సకాలంలో మందులు వాడకపోవడంతో ఇతరులకు సోకే ప్రమాదం ఉందని అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. బాధితులకు మందులు అందజేస్తూ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రతి ఏటా మార్చి 24న ప్రపంచ క్షయ నివారణ



దినోత్సవం నిర్వహిస్తు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. వ్యాధి సోకిన వ్యక్తులు దగ్గితే వారి నుంచి బ్యాక్టీరియా మరొకరికి సోకుతుందని, తద్వారా రోగనిరోధక శక్తి తగ్గిన సమయంలో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. అంటువ్యాధి కావడంతో ఇంట్లో ఉన్న ప్రతి ఒక్కరూ క్షయ బారిన పడే ప్రమాదం ఉందని, పూర్వీకుల నుంచి సోకే వ్యాధి కాదని, కేవలం దగ్గు ద్వారా వ్యాపించే ప్రాణాంతకరమైన వ్యాధి క్షయ అని, ఇది గాలి ద్వారా ఊపిరితిత్తులకు సోకుతుందని, అక్కడి నుంచి మెదడు, కిడ్నీ ఇతర భాగాలకు వ్యాపిస్తుందని తెలిపారు. ఊపిరితిత్తులకు ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు దానికి సంబంధించిన లక్షణాలు కనిపిస్తాయని పేర్కొన్నారు. క్షయకు గురిచేసే వైరస్ ఊపిరితిత్తుల్లో నివసిస్తుంది కాబట్టి పోషకాహార లోపంతో బాధపడే వారికి, వెంటిలేషన్ సరిగా లేని ఇళ్లలో ఉండే వారికి, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి, మధుమేహం హెచ్ఐవి బాధితులకు, వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండే వారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం అధికంగా ఉంటుందని తెలిపారు. వ్యాధి బారిన పడిన వారిలో ఎడతెరిపిలేని దగ్గు, దగ్గినప్పుడు రక్తం పడటం, సాయంత్రం వేళ జ్వరం రావడం, నీరసంగా ఉండటం, బరువు తగ్గడం, ఛాతిలో నొప్పి, ఆయాసం అధికంగా ఉండడం, ఆకలి మందగించడం, వంటి లక్షణాలు కనిపిస్తాయని అన్నారు. మైక్రోస్కోపీ ఆర్ పిసిఆర్, సి బి నాట్ పరీక్షలు నిర్వహించడం ద్వారా వ్యాధిని నిర్ధారిస్తారని తెలిపారు. క్షయ పై అందరికీ అవగాహన ఉండాలని, అప్పుడే నియంత్రణ సాధ్యమవుతుందని, మధుమేహ బాధితులు వృద్ధులు, పొగ తాగే అలవాటు ఉన్నవాళ్లు, గుట్కా, పాన్ తినేవారు, ఈ వ్యాధి లక్షణాలు కలిగి ఉన్నప్పుడు వెంటనే వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రతి పిహెచ్సిలో ఈ పరీక్షలు చేసి అన్ని రకాల మందులు ఇస్తారని, క్షయ వ్యాధి బారిన పడినవారు ఆరు నెలలపాటు క్రమం తప్పకుండా మందులు వాడాలని తెలిపారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఉత్తమ సేవలు అందించిన వారికి అవార్డులు అందించారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన క్షయ వ్యాధి అవగాహన స్టాల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాదేవి, డాక్టర్ శ్రీదేవి, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, డెమో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ జలాలు పెంచడమే లక్ష్యంగా కృషిచేయాలి

### - ప్రతీ నీటిబొట్టును ఒడిసిపట్టాలి

### - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

వాన నీటిని సంరక్షించి భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు.సోమవారం జిల్లాలోని స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలోని తాటికొండ గ్రామపంచాయతీ పరిధిలోగల రైతువేదికలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో కేంద్రప్రభుత్వం చేపట్టిన ప్రధానమంత్రి కృషి సించాయీ యోజన 2.0 (డబ్ల్యూడీసీ-పీఎంకెఎస్‌వై2.0) పథకం అమల్లో భాగంగా వాటర్ షెడ్ యాత్ర (నీటి పరీవాహక ప్రాంతం/యాత్ర) ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణలోని 21జిల్లాల వారీగా 35ప్రాజెక్టుల ద్వారా మొత్తం (248) గ్రామాల్లో భాగంగా జనగామ జిల్లాలో మొదటిగా తాటికొండ గ్రామం ఎంపికైందన్నారు. నీటిని వృథా కానివ్వకుండా ప్రతి నీటి బొట్టును



ఒడిసిపట్టడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. భూమిలోకి ఇంకగా మిగిలిన వర్షపు నీటిని నిల్వ చేసేందుకు గాను చెక్ డ్యామ్స్, రాతి డ్యామ్స్, ఊట కుంటల ద్వారా భూగర్భ జలమట్టాన్ని పెంచడంతో సాగుకు నీరు అందుతుందని పేర్కొన్నారు. వచ్చదనాన్ని, నీటిని రక్షించే సామర్థ్యాన్ని పెంచటం కోసం భూసార, నీటి సంరక్షణ పనులకు ఈపథకం ద్వారా పండ్ల తోటల పెంపకం, అడవి మొక్కల పెంపకం వంటి వాటిని ఉపాధి హామీ పథకం కింద పనులను అదనంగా ఈ గ్రామానికి మంజూరు చేస్తామన్నారు. ఈకరువు పనికి రోజుకు రూ.300 ప్రభుత్వం చెల్లిస్తుందని, ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అలాగే వాటర్ షెడ్ పథకంలో భాగంగా రూ.50వేల రుణ సదుపాయాన్ని స్వయం సహాయక సంఘాల సభ్యులకు అందిస్తోందని, ఈ రుణ సౌకర్యాన్ని ఉపాధి కల్పన పనులకు చేపట్టాలని సూచించారు.వేసవి దృష్ట్యా ఈ మూడు నెలలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఎండ దెబ్బ తగలకుండా ప్రతీఒక్కరూ తగిన జాగ్రత్త చర్యలు పాటించాలన్నారు.తదనంతరం పలువురు వాటర్ షెడ్ మార్గదర్శకులను శాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రాలతో పాటు మెమెంటోలను అందజేశారు. అంతకుముందు తాటికొండ పాత బస్టాండ్ నుంచి రైతు వేదిక వరకు వాటర్ షెడ్ ర్యాలీని పచ్చజెండా ఊపి కలెక్టర్ ప్రారంభించి, సంబంధిత అధికారులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ ప్రజలు, విద్యార్థులతో కలిసి యాత్ర చేపట్టారు. అనంతరం రైతు వేదిక వద్ద శ్రమదానంలో భాగంగా మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ వసంత, డీపీఏ రామారావు నాయక్, డీపీఎస్‌ఓ వెంకట్ రెడ్డి, ఎంపిడిఓ విజయ శ్రీ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ సుధీర్‌రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు, రైతులు, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాదిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

*ఖానాపురం, మార్చి 24, (ప్రభాతవార్త*



క్షయ వ్యాదిపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండి సరైన సమయంలో సరైన చికిత్స నందించి వ్యాది నిర్మూలనకు కృషి చేయాలని ప్రాథమిక వైద్యాధికారి డా.అరుణ్‌కుమార్ అన్నారు. సోమవారం ప్రపంచ క్షయవ్యాది దినోత్సవం సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డా.జ్యోతి అధ్యక్షతన ప్రపంచ క్షయ వ్యాది దినోత్సవం అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డా.జ్యోతి మాట్లాడుతూ ప్రపంచ క్షయవ్యాది దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 24న జరుపుకుంటారని, ఈ దినోత్సవం ద్వారా టీబీ వ్యాది గురించి ప్రజలకు అవగాహన కల్పించి దానిని అంతరం చేయడానికి ప్రోత్సహిస్తారని తెలిపారు. ఊపిరితిత్తుల టీబీ ఉన్నవారు దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ఉమ్మివేసినప్పుడు తుంపర్ల ద్వారా వ్యాది నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారికి పోషకాహార లోపం ఉన్న వారికి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. టీబీ వ్యాది కూడా ఇతర వ్యాదుల లాగా మందులతో నయం అవుతుందని భయపడాల్సిన, దాచుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ సందర్భంగా టీబీ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య, సూపర్వైజర్ దామోదర్‌రెడ్డి, ఫార్మసిస్టు శ్రీనివాసచారి, హెల్త్ అసిస్టెంట్స్ భాస్కర్, రాంప్రసాద్‌రెడ్డి, భద్రునాయక్, సునీత, అంగన్వాడీ సూపర్వైజర్ అంగన్వాడీ టీచర్స్ అన్ని సబ్ సెంటర్ల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## భక్తుల ఇంటికి భద్రాద్రి తలంబ్రాలు

*జనగామ కల్చరల్, మార్చి 24 (ప్రభాతవార్త :*

జనగామ ఆర్టీసీ డిపో లాజిస్టిక్ (కార్గో) ద్వారా భక్తుల ఇంటికే శ్రీ సీతారాముల కళ్యాణం తలంబ్రాలను రూ.151కే అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. సోమవారం కలెక్టర్ వారి కార్యాలయంలో శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణ పోస్టర్‌ను ఆర్టీసీ అధికారుల ఆధ్వర్యంలో కలెక్టర్ ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులు జనగామ బస్టాండ్ ఆవరణలో ఉన్న కార్గో లాజిస్టిక్ ద్వారా బుక్ చేసుకోవాలని కోరారు. అనంతరం ఆర్టీసీ డిపో మేనేజర్ స్వాతి తెలియజేస్తూ మరిన్ని వివరాల కు 9154298762 ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేటగాళ్ల విద్యుత్ ఉచ్చుకు యువకుడు బలి

- వేటగాళ్లు పెట్టిన విద్యుత్ వైర్లు తగిలి మృతి చెందిన మేకల కరుణాకర్
- చీమలపాడు బొద్దుబండ వాగు వద్ద జరిగిన ఘటన
- మేకల ఆచూకీ కోసం గాలింపుకి వెళ్లిన తండ్రి కొడుకులు

**కారేపల్లి మార్చి24 ప్రభాతవార్త :**

తాము జీవనభృతిక ప్రతిరోజు అడవికి వెళ్లి మేకలను మేపుకొని బ్రతుకు కొనసాగిస్తున్న ఆ తండ్రి కొడుకులు కొన్ని మేకలు అడవిలో తప్పిపోవడంతో వాటిని వెతుకుదామని గాలింపు చర్యలు చేపట్టిన కారణంగా అనుకోని ప్రమాదం జరిగి కరుణాకర్ మృతి చెందాడు. అడవి జంతువుల వేట కోసం వేటగాళ్ల విద్యుత్ వైరుతో పెట్టిన ఉచ్చు కారణంగా ప్రమాదానికి గురై యువకుడు విద్యుత్ శాఖకు గురై మృతి చెందిన సంఘటన సింగరేణి మండలం చీమలపాడు గ్రామ సమీపంలో బొద్దుబండ వాగు వద్ద ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వేటగాళ్లు అడవి జంతువులను వేటాడేందుకు ఏర్పాటు చేసిన విద్యుత్ తీగల ఉచ్చు తగిలి యువకుడు మృతి చెందిన ఘటన సింగరేణి మండల పరిధిలోని



చీమలపాడు గ్రామ సమీపంలో గల ఏన్కూర్ మండల పరిధిలో గల బొద్దుబండ వాగు ఆదివారం రాత్రి వద్ద జరిగింది. చీమలపాడు గ్రామానికి చెందిన మేకల కోటయ్య కుమారుడు కరుణాకర్ కలసి తమ మేకలు తప్పిపోవడంతో వెతుక్కుంటూ పాటిమీదిగుంపు గ్రామ సమీపంలోని బొద్దుబండ వాగు వైపు వెళ్లారు చీకట్లో తప్పిపోయిన మేకలను వెతుకుతున్న క్రమంలో కోటయ్య కుమారుడు కరుణాకర్(18)కి వేటగాళ్లు కరెంటు తీగలతో పెట్టిన ఉచ్చుకి పెట్టిన వైర్లు తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. దీనికి సంబంధించి ఆ ప్రాంతం ఏన్కూరు పరిధిలో రావటంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పశువులను అక్రమంగా తరిస్తున్న ట్రాలీ పట్టివేత

**టేకులపల్లి, మార్చి 24, ప్రభాతవార్త:**

అనుమతులు లేకుండా ట్రాలీ ఆటోలో అక్రమంగా తరలిస్తున్న ఐదు పశువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై పి. సురేష్ తెలిపిన వివరాలు ప్రకారం ఆదివారం రాత్రి 9.30 గంటల తడికలపూడిలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా క్రమంలో తడికలపూడి క్రాస్ రోడ్ వద్ద,తడికలపూడి నుంచి సూర్యాపేట వెళ్తున్న ఆటో టీఎస్ 29 టీ 2536 నెంబరు గల ట్రాలీని ఆపి తనిఖీలు చేశారు. అందులో అనుమతులు లేకుండా కోడే దూడలు తరలిస్తున్నట్లు గుర్తించారు. అనంతరం ఆ పశువులు, ఆటో ట్రాలీని పోలీసులు స్వాధీనం చేసుకుని గరుడపల్లి లాలయ్య, మొరంపల్లి నాగరాజు అనే ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి కోడెదూడలను గోశాలకు పంపించినట్లు ఎస్సై తెలిపారు.

# పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య



**కామేపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో పశువుల సంత ఎదురుగా శ్రీ విజయదుర్గా ఫిల్లింగ్ స్టేషన్ వారి నూతన పెట్రోల్ బంక్ ను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సోమవారం ప్రారంభించారు. పెట్రోల్ బంక్ నిర్వాహకులు ధరావత్ బాలు, ధరావత్ హరిత కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొండాయిగూడెం పిఎసిఎస్ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు తండ్రి ధనియాకుల వీరయ్య దశదిన కర్మ కార్యక్రమాల్లో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.వారి కుటుంబాని కి ప్రగాఢ సానుభూతి తెలియజేసి మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫత్తే మహమ్మద్, బానోత్ నరసింహ నాయక్, బానోత్ కస్తూరిబాయి,మేకపోతుల మహేష్ శీలం పుల్లయ్య, సామినేని మోహన్ రావు, బాదావత్ నాగరాజు,బత్తుల వీరబాబు, చల్ల మల్లయ్య, బండి ఉపేందర్,మొగిలి శ్రీను, చిట్టిబాబు, పాటిబండ ప్రసాదు, చింటూ, దండగల దేవేంద్ర, కొమ్మినేని శ్రీను, కొమ్మినేని అప్పారావు, దొడ్డ ఏసు తదితరులు పాల్గొన్నారు

# సీతారామ ప్రాజెక్ట్‌ను సందర్శించిన సిపిఎం జిల్లా బృందం

- సాగుభూములకు నీళ్ళు అందించి సస్యశ్యామలం చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్



**ములకలపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:**

సీతారామ ప్రాజెక్ట్ సాగునీరు భద్రాద్రి జిల్లా సాగుభూములకు నీరు అందించి జిల్లాను సస్యశ్యామలం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారం మండలంలోని ఒడ్డురామవరం, కమలాపురంలో ఉన్న సీతారామ ప్రాజెక్ట్ పంప్‌హౌస్‌లను సిపిఎం జిల్లా బృందం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా రైతాంగాన్ని మభ్యపెట్టేందుకు ప్రాజెక్టు పూర్తికాకుండానే ఆగమేగాల మీద సిఎం చేతుల మీదుగా ప్రారంభించారని అన్నారు. ప్రాజెక్టు నమూనాను మార్చుతూ రైతాంగానికి తీవ్రనష్టం కలిగించే విధంగా ప్రాజెక్ట్ నిర్మాణం కాలువల నిర్మాణం సాగుతుందని అన్నారు. ముందుగా ములకలపల్లి మండలంలో మూకమామిడి, మాదారం, పూసుగూడెం, వికెరామవరం తదితర చెరువులు, కుంటలను నింపి మండల రైతాంగానికి సాగునీరు అందించిన తర్వాతే ఖమ్మం జిల్లాకు నీరు తరలించాలని, బీడు భూములకు ప్రాజెక్టు నీరు అందించి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు ప్రాజెక్ట్ నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసి జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు అన్నవరపు కనకయ్య, ఎజె రమేష్, కొక్కెరపాటి పుల్లయ్య, బాల నర్సా రెడ్డి, కె బ్రహ్మాచారి, కారం పుల్లయ్య, అన్నవరపు సత్యనారాయణ, రేపాకుల శ్రీనివాస్, ముదిగొండ రాంబాబు, మాలోత్ రావూజా, ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, కృష్ణ, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# బైక్ ను ఢీ కొట్టిన మినీ ట్రక్ వాహనం

- వ్యక్తికి తీవ్ర గాయాలు

**పెనుబల్లి, మార్చి 24, ప్రభాతవార్త:**



బైక్ పై ప్రయాణిస్తున్న వృద్ధుడిని అశోక్ లేలాండ్ మినీ ట్రక్ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. పెనుబల్లి మండలం బయ్యానగూడెం వద్ద జాతీయ రహదారిపై తుమ్మలపల్లి గ్రామానికి చెందిన రాయల వెంకటేశ్వర్లు తుమ్మలపల్లి నుండి విఎం బంజర్ కి ద్విచక్ర వాహనంపై వస్తుండగా మామిడికాయ లోడుతో విఎం బంజర్ వైపు వెళుతున్న అశోక లేలాండ్ మినీ ట్రిక్ వాహనం వెనక నుండి టీ కొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు హుటాహుటిన పెనుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం అమెరికన్ వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

# జోరుగా జూదం

- స్థావరాలపై మెరుపు దాడి
- పట్టుబడ్డ పేకాట రాయుళ్ళు

**కరకగూడెం, ప్రభాతవార్త:**



మండలంలో పోలీసులు పేకాట స్థావరాలపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. కరకగూడెం మండలం సమత్ బట్టుపల్లి పంచాయతీ లోని నరసింహా స్వామి గుడి దగ్గర పేకాట జరుగుతోందన్న సమాచారంతో కరకగూడెం ఎస్సై తన సిబ్బందితో ఆకస్మికంగా దాడి నిర్వహించారు.ఈ దాడిలో రెండు సెల్‌ఫోన్లు, , రూ. 7000 నగదు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి, విచారణ జరుపుతున్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**టేకులపల్లి, మార్చి 24, ప్రభాతవార్త:**

మండలంలోని శంభుని గూడెం వాగు నుంచి ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను సోమవారం పట్టుకున్నట్లుగా టేకులపల్లి ఎస్సై పి. సురేష్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పోలీస్ సిబ్బందితో కలిసి ముత్యాలంపాడు క్రాస్ రోడ్, సులానగర్ గ్రామాల మధ్య పెట్రో లింగ్ నిర్వహిస్తుండగా అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను పట్టుకున్నట్లు తెలిపారు. అనుమతి పత్రాలు లేకపోవడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేనట్లు గుర్తించినట్లు పేర్కొ న్నారు. ఈమేరకు ట్రాక్టర్ను పోలీస్ స్టేషన్కు తరలించి ట్రాక్టర్ యజమాని అజ్మీర మాన్సింగ్ తో పాటు డ్రైవర్ కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# క్రీడా పాఠశాలలకు టీ షర్ట్, షార్ట్, ట్రాక్ షూట్ సరఫరాకై టెండర్లు పూర్తి

**-ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్**



భద్రాచలం, ప్రభాతవార్త :

గిరిజన విద్యార్థిని,విద్యార్థులకు చక్కటి విద్య బోధన, ప్రత్యేక మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహారముతో పాటు క్రీడలలో పాల్గొనే విద్యార్థిని, విద్యార్థులకు మన్నికైన క్రీడా దుస్తులు అందించి క్రీడలలో నిష్ణాతులు చేయడానికి క్రీడా పాఠశాలలకు టీ షర్ట్, షార్ట్ మరియు ట్రాక్ షూట్ సరఫరా చేయడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ అన్నారు. సోమవారం తన చాంబర్లో గిరిజన సంక్షేమ శాఖ క్రీడా పాఠశాలలకు సరఫరా చేసే టీ షర్ట్, షార్ట్ మరియు ట్రాక్ షూట్ క్రీడా సామాగ్రికి సంబంధించిన టెండర్ ప్రక్రియ కమిటీ సభ్యుల సమక్షంలో ఆయన ప్రారంభించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని క్రీడ పాఠశాలలకు టీ షర్ట్, షార్ట్ మరియు ట్రాక్ సూట్ క్రీడా సామాగ్రి సరఫరా చేయడానికి ఖమ్మం, మహబూబాబాద్, భద్రాచలం నుండి 03 మంది ఏజెన్సీ దారులు టెండర్లు దాఖలు చేశారని, టెండర్లలో చూపిన రేట్లు కాక అతి తక్కువ ధర కోడ్ చేసిన ఏజెన్సీలకు ఈ వస్తువులు సరఫరా చేయడానికి కమిటీ సభ్యుల సమక్షంలో ఆమోదించడం జరిగిందని, టెండర్ సమయంలో చూపిన శాంపిల్ ప్రకారము పాఠశాలలకు సరఫరా చేయాలని, క్రీడ కోచులు, హెచ్ఎంలు టెండర్ సమయంలో శాంపిల్ ప్రకారము చూపిన టీ షర్ట్, షార్ట్ మరియు ట్రాక్ షూట్ పరిశీలించి తీసుకోవాలని, క్రీడా దుస్తులు సరఫరా చేసే ఏజెన్సీదారులు నిబంధనలకు అతిక్రమించి వేరే క్రీడా దుస్తులు సరఫరా చేసినట్లు మా దృష్టికి వస్తే ఏజెన్సీలను రద్దు చేయడమే కాక శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, ఏ టి డి ఓ అశోక్, జిసిసి మేనేజర్ జయరాజ్, పీడీలు,పీఈటీలు, హెచ్ఎంలు, సిబ్బంది అశోక్ మరియు వివిధ ఏజెన్సీదారులు తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న అన్నెం సత్యాలు

**-పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మంత్రి పొంగులేటి, ఎంపీ బలరాం**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే డా తెల్లం వెంకట్రావు సమక్షంలో దుమ్ముగూడెం బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు, మాజీ జడ్పీటీసీ అన్నే సత్యనారాయణమూర్తి (సత్యాలు ) కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గం లో ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కారం మార్గం చూపుతూ, నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో ముందుకు నడుపుతున్న ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు. ఆయనతోపాటు మండల నాయకులు పూసం సావిత్రి,పొడియం సుబ్బారావు,కొండపల్లి నరేంద్ర, అల్లాడి వెంకటేష్,మోతుకూరి శ్రీకాంత్, బొల్లి శేఖర్ యాదవ్, కొయ్యలముడి సాగర్,ఎస్కే ఖాదర్ పాషా, బొల్లోజు రవి కుమార్, జెట్టి రామకృష్ణ,పిట్టా పూర్ణయ్య, కనుకు ముత్తయ్య, రాయపూడి శ్రవణ్,బుయ్యన వంశీ, రాయపూడి అనిల్,సిద్ది వసంత్, నిట్ట రమేష్, కొత్త నర్సింహారావు,సకినాల శరత్,మొత్తం 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ,భద్రాచలం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ తెల్లం సీతమ్మ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు(అబ్బులు ), డివిజన్ సేవాదళ్ అధ్యక్షులు పిలక వెంకటరమణ రెడ్డి, మాజీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వరావు (శివాజీ ),మండల సీనియర్ నాయకులు కుంజా శ్రీనివాసరావు, కెల్లా శేఖర్,తోట రమేష్, సేవాదళ్ మండల అధ్యక్షులు కొమ్ము రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# II ప్రభుత్వ పాఠశాలలకు సమకూరిన వంటపాత్రలు



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

పీఎం పోషణ్,ఆక లిమిటెడ్ కార్పొరేషన్, ప్రభుత్వ రంగ సంస్థ హైద్రాబాద్ సహకారంతో భద్రాచలం మండలంలోని 11 పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకానికి సమకూరాయి. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలతో వంట పాత్రలు మండల విద్యాశాఖ అధికారి టీ.రమ సోమవారం ఉదయం మండలం వనరుల కేంద్రం భద్రాచలం నందు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, వంట ఏజెన్సీ వారిని పిలిపించి అందజేశారు. ఈ వంట పాత్ర వివరాలను స్టాక్ రిజిష్టర్ నందు నమోదు చేసుకుని వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సదరు పాఠశాలలు ప్రధానోపాధ్యాయులు, ఎండీఎం ఏజెన్సీ ప్రతినిధులు, సీఆర్పీలు, ఎంఆర్సీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద బాలుడికి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేత

**-పేగు సంబంధిత వ్యాధితో బాధపడుతున్న 3 యేళ్ళ బాలుడు**

**-దాతృత్వం చూపిన అరబ్బు దేశంలో స్థిరపడ్డ మీరా**



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల మండలం,ఆర్ కొత్తగూడెం గ్రామంలోని అతి నిరుపేద కుటుంబానికి చెందిన కణితి రామకృష్ణ,సోని దంపతుల 3 యేళ్ళ కొడుకు భువిన్ అధ్విత్ రామ్ పుట్టుకతో పేగు సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు.మల విసర్జన సక్రమంగా జరగకపోవడం,తరచూ అనారోగ్యానికి గురవుతున్న బాలుడిని పిల్లల వైద్యునికి చూపిస్తే పేగుకి ఇన్ఫెక్షన్ అయ్యిందని మందులు రాసి ఇచ్చేది.అవి వాడినన్ని రోజులు బాగున్నా.. తర్వాత మళ్లీ మామూలుగానే అనారోగ్యానికి గురయ్యేది.ఇప్పటి వరకు అక్కడిక్కడ అప్పు చేసి వైద్యం అందించారు.ఆరోగ్యంలో అస్సలు మార్పు రాకపోవడంతో అప్పు చేసి మరీ హైదరాబాద్ లోని యశోద ప్రైవేటు ఆసుపత్రిలో చూపించారు. అన్ని పరీక్షలు నిర్వహించిన సంబంధిత వైద్యులు చివరిగా బయోప్సీ పరీక్ష ద్వారా పెద్ద పేగు నమూనా సేకరించి పేగు సంబంధిత వ్యాధిగా నిర్థారించారు.ఇది అరుదైన పేగు వ్యాధి. మందులతో నయం కాకపోతే శస్త్ర చికిత్స విధానంతో నయం చేయవచ్చునని, దీని శస్త్ర చికిత్సకుగాను రూ.3,4 లక్షల రూపాయల వరకు ఖర్చు అవుతుందని తెలియజేశారు. దీంతో దాతల సాయం కోసం ఎదురు చూస్తూ స్థానికంగా గల బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ నిర్వాహక బృందాన్ని చరవాణి ద్వారా ఆశ్రయించి సాయం కోరారు. స్పందించిన నిర్వాహకులు డాక్టర్ గాయిత్రి,డాక్టర్ పసుపులేటి ప్రవీణ సహకారంతో అరబ్ దేశంలోని అబుదాబి పట్టణంలో స్థిరపడ్డ మీరా తెలియజేయడంతో గొప్ప మనసుతో స్పందించి బాలుడి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.లక్ష ఆర్థిక సహాయాన్నిబాధిత కుటుంబం యొక్క బ్యాంకు ఖాతాకు ఆన్లైన్ ద్వారా నేరుగా అందించి మానవత్వాన్ని పరిమళింపజేసారు. సాయం పొందిన బాధిత కుటుంబం మరియు స్థానికంగా గల బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ నిర్వాహక బృందం ఆర్థిక సాయం అందించిన మీరాకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా సహాయం చేయాలనుకునే దాతలు బాధిత కుటుంబం ఫోన్ నెంబర్ 9063151404ను సంప్రదించాలని బ్యూటిఫుల్ లైఫ్ అసోసియేషన్ సభ్యులు కోరారు.

# గిరిజన ముసుగులో సంతవేలంలో పాల్గొనే వారిపై చర్యలు తీసుకోవాలి

**-జీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు పాయం**



చర్ల, ప్రభాతవార్త :

చర్ల గ్రామపంచాయతీలో ఈ నెల 27న జరిగే బహిరంగ సంత వేలం పాట నిర్వహించుటకు సంబంధిత అధికారులు షెడ్యూల్ విడుదల చేశారని, ఈ యొక్క సంత వేలంపాట షెడ్యూల్ ఏరియా పీసా చట్టం నిబంధనల ప్రకారంగా నిర్వర్తించి ఆదివాసి నిరుద్యోగులకు అవకాశం కల్పించి ఉపాధి పొందే విధంగా అధికారులు కృషి చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ కోరారు. ఈ మేరకు సోమవారం ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం పాట సమయంలో అదే బుడే అమాయక గిరిజనులను పట్టుకొని వారి ద్వారాగా గిరిజనుల తరుపున డీడీలు కట్టించి పాటలో పాల్గొని బినామీలుగా చెలామనీ అవుతున్నారని,అలాంటి వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈసారి బినామీలు సంతలో ప్రవేశిస్తే మాత్రం ఆదివాసులు తిరగబడి వారిని కట్టడి చేస్తారని,అధికారులు కూడా ఏజెన్సీ నిబంధనలప్రకారంగా సంత వేలంపాట నిర్వర్తించి పూర్తిగా ఆదివాసులు ఉపాధి పొందే విధంగా పాటను నిర్వర్తించి వాళ్ళకి న్యాయం చేయాలని కోరారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో పూనెం వరప్రసాద్, జీఎస్పి వర్కింగ్ ప్రెసిడెంట్ ఇర్పా ప్రకాష్, స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర నాయకులు సరేం.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రామభక్తిని చాటుకున్న రామదాసు భక్తమండలి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :





రామదాసు భక్తి మండలి తరుపున శ్రీరామదాసు తిరుపతమ్మ, తిరుపతిల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో సేంద్రియ పద్ధతిలో పండించిన వరి పంట ఒలిపించి సోమవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు భక్త రామదాసు వారసులు కంచర్ల శ్రీనివాసరావు సమక్షంలో అప్పగించారు. ఈ సందర్భంగా శ్రీరామదాసు తిరుపతి మాట్లాడుతూ .. గత రెండు నెలలుగా సుమారు మూడు క్వింటాళ్ల తలంబ్రాలను శ్రీరామనవమి నాడు భద్రాచలంలో జరిగే సీతారామ చంద్రుల కళ్యాణార్థమై పాదయాత్రగా వచ్చి దేవస్థానంకు సమర్పించడం జరుగుతుందని, రామదాసు భక్తి మండలి వారి తరఫున భక్తులు సమర్పించిన చీర సారే, వివిధ రకాల పిండి వంటలు, పండ్లు, ఫలహారాలు, ముత్యాలు మొదలగు అపురూప కానుకలను ఆలయంలో అందించడం జరిగిందని అన్నారు. అలాగే అన్నదానం కొరకు రామదాసు భక్తి మండలి ద్వారా సేకరించిన సుమారు ఐదు క్వింటాళ్ల బియ్యం తానీషా భవనంలో అందించడం జరిగిందని అన్నారు. వడ్లు వలిచే కార్యక్రమంలో తెలంగాణ ,ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక , తమిళనాడు మొదలగు రాష్ట్రాల నుండి అశేష భక్తజన వాహిని పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు.

# ఎన్జీవో సేవలు ప్రశంసనీయం



భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :

ఎన్జీవో సేవలు ప్రశంసనీయమని డిప్యూటీ డీఎం అండ్ హెచ్వో డా. చైతన్య అన్నారు. సోమవారం భద్రాచలంలోని ఏఎంసీ కాలనీలోని పల్లె దవాఖానలో ఐటీసీ మిషన్ సునేహ్రా కల్, ఐజీడీ ఎన్జీవోల ఆధ్వర్యంలో ఫ్రంట్ లైన్ వర్కర్స్ (ఎఫ్ఎల్డబ్ల్యూ) ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో రక్తహీనత, పోషకాహార లోపం నివారణపై చర్చించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సుభాష్, సీడీపీవో వీ.జ్యోతి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు,ఐటీసీ మిషన్ సునేహ్రా కల్, ఐజీడీ ఎన్జీవో నుండి జిల్లా ఇన్చార్జ్ అనిల్ కుమార్, ఫీల్డ్ ఇన్చార్జ్ స్వాతి, భరత్ పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్టు పనులు పరిశీలించిన సిపిఎం బృందం

## - స్వార్థ ప్రయోజనాల కోసం జిల్లా రైతాంగానికి తీవ్ర అన్యాయం

**జూలూరుపాడు, మార్చి 24 – ప్రభాతవార్త:**

మండలంలోని సీతారామ ప్రాజెక్టు పనులను సిపిఎం పార్టీ బృందం సోమవారం పరిశీలించింది. జిల్లాకు జరుగుతున్నటువంటి తీరును ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి కళ్ళల్లో కారం కొట్టి సీతారామ ప్రాజెక్టు నీళ్లను తమ స్వార్థ ప్రయోజనాల కోసం తమ నియోజకవర్గాల అభివృద్ధి కోసం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి అన్యాయం చేస్తూ సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఖమ్మం జిల్లాకు తీసుకువెళ్తున్నారు అని ఆరోపించారు దుమ్ముగూడెం ప్రాజెక్టు మొదలుకొని నేటి సీతారామ ప్రాజెక్టు దాకా ఈ జిల్లా రైతాంగానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కానీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కానీ తీవ్రమైనటువంటి అన్యాయం జరుగుతోందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత నాటి ముఖ్యమంత్రి పేర్లు మార్చి డిజైన్లు మార్చి సీతారామ ప్రాజెక్టుగా నామకరణం చేసి ఈ జిల్లాలోని నాలుగు లక్షల ఎకరాల భూమికి సాగునీరు అందిస్తానని చెప్పి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగం దగ్గర భూసేకరణ చేసి 10 ఏళ్లుగా సాగదీత దారనితో ప్రాజెక్టు పూర్తి చేయకుండా ఉండటం ద్వారా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తుమ్మల నాగేశ్వరరావు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే సాగరు ఆయకట్టు స్థిరీకరణ



పేరుతో ఈ జిల్లా రైతులకు అన్యాయం చేస్తూ తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఈ జిల్లా నీళ్లను తరలిస్తున్నారని పేర్కొన్నారు ముందుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతాంగానికి వాస్తవాలు తెలియజేసి ఈ జిల్లాలో రైతాంగానికి సాగునీరు అందించిన తరువాతనే మిగులు జలాలను మాత్రమే సాగరాయకట్టు స్థిరీకరణకు ఉపయోగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, అన్నవరపు కనకయ్య జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాసరావు, అన్నవరపు సత్యనారాయణ, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాస నరేష్ గార్లపాటి వెంకటి, గడిదేసి కనకరత్నం, రాచబంటి కోటేశ్వరరావు జల్లిక రాధాకృష్ణ శాఖ కార్యదర్శి బొల్లి లక్ష్మయ్య బోడ అభిమిత్ర దారావత్ రమేష్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

# కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**జూలూరుపాడు, మార్చి 24 – ప్రభాతవార్త:**



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చిలుకూరు రమేష్ అన్నారు. సోమవారం ఇక్కడ జరిగిన బిజెపి మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఎంత అప్పు ఉన్న రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని కొంతమంది రైతులకు మాత్రమే మాఫీ చేశారన్నారు. సుమారు 65 లక్షల మంది రైతులు ఉంటే 20 లక్షల మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారని రెండు లక్షల రూపాయలు పైబడి రుణాలు ఉన్న రైతులు ముఖ్యమంత్రి మంత్రులు పదేపదే చెప్పిన మాటలు నమ్మి 2 లక్షలకు పైబడి ఉన్న లక్ష రెండు లక్షల రూపాయలు రైతులు చెల్లించారని కానీ వారికి రుణమాఫీ కాలేదన్నారు రైతు భరోసా ఖరీఫ్లో ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వలేదని రబీలో ఇస్తామని చెప్పి ఇప్పటివరకు రెండు మూడు ఎకరాలకు మాత్రమే రైతుల ఖాతాలో వేశారని ఆరోపించారు. వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పిన పాలకులు కొద్దిమందికి 6000 చొప్పున ఇచ్చారని పంటలన్నిటికీ బోనస్ ఇస్తామని చెప్పి మాత్రమే 500 రూపాయలు ఇస్తున్నారని ఆయన పేర్కొన్నారు పంటల బీమా రైతు బీమా అమలు చేయట్లేదని కాంగ్రెస్ పార్టీ రైతులను కూలీలను నిరుద్యోగులను మహిళలు వృద్ధులు వికలాంగులను అందరినీ మోసం చేసిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు నున్న రమేష్, సిరిపురం ప్రసాద్ తెల్లం నరసింహారావు నిమ్మటూరి రామారావు భూక్య రమేష్ గోపాలరావు భూక్య రవి, నర్వనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో ఘనంగా జరిగిన "వరల్డ్ టీబీ డే వేడుకలు"

**కొత్తగూడెం, మార్చి 24 – ప్రభాతవార్త:**



"వరల్డ్ టీబీ డే" సందర్భంగా సోమవారం కొత్తగూడెంలో అడిషనల్ కలెక్టర్ డి. వేణుగోపాల్ గారు జండా ఊపి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాస్కర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ... క్షయ వ్యాధి లక్షణాలు, ఎవరికైనా రెండు వారాల నుంచి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గటం, దగ్గినప్పుడు తేమడ పడటం, తెమడలో రక్తం పడటం, గడ్డలు వంటివి ఉన్నట్లయితే దగ్గరలోని హాస్పిటల్ కి వెళ్లి తేమడ పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ జరిగిన తర్వాత ఆరు నెలలు క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చునని తెలియజేశారు. మందులు వాడుతున్న అంతకాలం ప్రతినెల 1000 పోషణ భత్యం నిమిత్తం నిక్షయ పోషణ యోజన పథకం ద్వారా నేరుగా పేషెంట్ ఎకౌంట్లో జమ చేయడం జరుగుతుంది. టీబీ డాక్టర్ బాలాజీ వ్యాధి రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైద్యులు, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

# విలేఖరులకు కేటాయించిన ఇంటి స్థలాలను వెంటనే ఇవ్వాలి

**కొత్తగూడెం, మార్చి 24 – ప్రభాతవార్త:**



మాజీ మంత్రివర్యులు శ్రీ వనమా వెంకటేశ్వరరావు ఆదేశానుసారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న గ్రీవెన్స్ డే లో కొత్తగూడెం జర్నలిస్టులకు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో గంగాభిషాన్ బస్తి వద్ద కేటాయించిన 10 ఎకరాల 18 గుంటల భూమిని జర్నలిస్టులకు ఇచ్చుట కొరకు ఇప్పటి కాంగ్రెస్ గవర్నమెంట్ లోని అధికారులు 2.30 కోట్లు చెల్లించాలని లేనియెడల జర్నలిస్టులకు భూమిని ఇవ్వడం జరగదని చెప్పడంతో కొత్తగూడెం బి ఆర్ఎస్ నాయకులు జర్నలిస్టులకు భూమిని ఉచితంగా ఇవ్వాలని అదనపు కలెక్టర్కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వరరావు, కొత్తగూడెం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ వేల్పుల దామోదర్, ఉర్దూగర్ మాజీ చైర్మన్ అన్వర్ పాషా, ఆత్మ కమిటీ డైరెక్టర్ శేషాద్రి వినోద్ కుమార్, బొందుగుల శ్రీధర్, కరాటే శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ తాడూరి రజాక్, మాజీ వార్డ్ మెంబర్లు పాదిలి వెంకటాచలం చిన్న, గోనె కాదన్నా సురేష్, బిఆర్ఎస్ నాయకులు రాజవరపు మురళి, తంబళ్ల శ్రీను, గడ్డి గుట్ట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు విస్తృత ఏర్పాట్లు చేయండి

## - ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, మార్చి 24 – ప్రభాతవార్త:**



రంజాన్ పండుగ సందర్భంగా బస్తీలు, గ్రామాల్లో ఎలాంటి అసౌకర్యం కలగకుండా విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న ఆయన సోమవారం మున్సిపల్, పోలీసు, పంచాయతీ రాజ్ శాఖల సబ్ డివిజన్, మండల స్థాయి అధికారులకు సోమవారం ఫోన్ చేసి పలు సూచనలు చేశారు. ఉపవాస దీక్షలు, రంజాన్ పండుగ సందర్భంగా మజీదులు, బస్తీలు, గ్రామాల్లో ఇఫ్తార్ విందులు, ప్రత్యేక ప్రార్థనలు జరుగుతున్నాయని ఈ ప్రాంతాల్లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని, విధుల్లో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈద్గాలు, మజీదులు పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సౌకర్యం, పారిశుద్ధ్యం చేపట్టాలని సూచించారు. అదేవిధంగా పండుగ రోజు ప్రార్థనలు నిర్వహించే ఈద్గాలు వద్ద జరిగే ప్రార్థనల సందర్భంగా త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలనీ, పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి పండుగ ఉత్సవాలు ప్రశాంతగా జరిగేలా చర్యలు తీసుకోవాల ఆదేశించారు.

# స్పెషల్ జుడీషియల్ సెకండ్క్లాస్ మెజిస్ట్రేట్గా 'మెందు'

**కొత్తగూడెం లీగల్, మార్చి 24 – ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వుల మేరకు కొత్తగూడెం స్పెషల్ జుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్గా న్యాయవాది మెందు రాజమల్లు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు నియామక ఉత్తర్వులు అందించారు. న్యాయవాద వృత్తికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఆయనకు ఈ అరుదైన గౌరవం దక్కిందని పలువురు న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు.

# క్షయవాది నిర్మూలన అవగాహన ర్యాలీ

**జూలూరుపాడు, మార్చి 24 – ప్రభాతవార్త:**

జాతీయ క్షయ వ్యాధి దినోత్సవ సందర్భంగా సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షయ వ్యాధి అవగాహనరాలిని నిర్వహించారు ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ టీబీ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు ఈ వ్యాధి సోకిన వారు ముందుగా గుర్తించినట్లయితే ఆరు నెలలు క్రమం తప్పకుండా వాడితే పూర్తి గా వ్యాధిని నిర్మూలించవచ్చు అన్నారు వ్యాధి సోకిన వారిని అంటరాని వారిగా చూడవద్దని వ్యాధి మరొకరికి సంక్రమించకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు మండలంలో 23 మంది వ్యాధిగ్రస్తులు క్రమం తప్పకుండా మందులు వాడి 18 మంది వ్యాధి నుండి బయటపడ్డారని ఆయన తెలిపారు వ్యాధి సోకిన వారికి ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా మందులు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామకృష్ణ సూపర్వైజర్ ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.



# కొత్తగూడెం కార్పోరేషన్ ఏర్పాటు బిల్లుకు అసెంబ్లీలో ఆమోదం

**- అసెంబ్లీలో ప్రకటించిన మంత్రి శ్రీధర్‌బాబు**

**- పట్టుబట్టి కార్పోరేసన్ సాధించిన కూనంనేని**

కొత్తగూడెం, మార్చి 24 - ప్రభాతవార్త:



కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీతోపాటు సుజాతనగర్ మండల పరిధిలోని ఏడు గ్రామపంచాయతీలు కలుపుతూ కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీలో ప్రెవేశపెట్టిన బిల్లుకు ఆమోదం లభించింది. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు ఈమేరకు రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించారు. కార్పొరేషన్ ఏర్పాటు బిల్లుకు ఆమోదం తెలపడంతో కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆనందం వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్కకు, జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, జిల్లా కలెక్టర్ జితేష్ వి పటిల్కు కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఆమోదం లభించడంతో గవర్నర్ ఆమోదంతో త్వరలో గెజిట్ విడుదల కానుంది. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతోనే కార్పోరేషన్ ఏర్పాటు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేసి సాధించానని, కొద్ది రోజుల్లోనే కొత్తగూడెం ప్రాంతం నగరాలకు తీసిపోని విధంగా అన్ని రంగాల్లో అవృద్ధి సాధిస్తుందని తెలిపారు. కార్పోరేషన్ ఏర్పాటు వల్ల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, ప్రజల ఆస్తులకు సరైన విలువ పెరుగుతుందన్నారు. ఇప్పటికే పారిశ్రామికంగా అభివృద్ధి సాధిస్తున్న కొత్తగూడెం ప్రాంతం మరిన్ని పరిశ్రమల ఏర్పాటు దారులు ఏర్పడతాయని తద్వారా ఉద్యోగ, ఉపాది అవకాశాలు మెరుగుపడతాయని, జిల్లాలో విస్తారంగా ఉన్న బొగ్గు, విద్యుత్, అటవీ, ఖనిజ సంపద ఆదారిత పరిశ్రమల ఏర్పాటు వేగవంతం కానుందన్నారు. ఎప్పటినుంచో నిలిచిపోయిన పాల్వంచ ఎన్నికలకు అడ్డంకులు తొలిగిపోయాయని తెలిపారు. గెలిసిన 15 నెలల కాలంలోనే కార్పొరేషన్ సాధించి నియోజకవర్గ ప్రజలకు గెలుపు ఫలాలు అందించడం పట్ల అన్నివర్గాల్లో హర్షం వ్యక్తం అవుతోంది. కార్పొరేషన్ ఏర్పాటుకు నిరంతరం కృషి చేసిన శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావుకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ సాబీర్ పాషా కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి శ్రీకారం: జయరాజు

**- మొక్కలే కనిపించే దేవుళ్ళు : జిల్లా కలెక్టర్ జితేష్**

కొత్తగూడెం, మార్చి 24 - ప్రభాతవార్త:

కొత్తగూడెం నుండే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రకృతి ఆరోగ్య ఉద్యమానికి శ్రీకారం చుడుతున్నామని ప్రముఖ ప్రకృతి కవి, ప్రకృతి ఆశ్రమం వ్యవస్థాపకులు జయరాజు అన్నారు. ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు కొత్తగూడెం క్లబ్లో జరిగిన ప్రకృతి ఆరోగ్య మహాసభల్లో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రజల్లో ప్రకృతి పైన, ఆరోగ్యం పైన అవగాహనను పెంచడం లక్ష్యంగా ఇది సాగుతుందని తెలిపారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్, జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ.. కనిపించే మొక్కలే ప్రత్యక్ష దైవాలని అన్నారు. ప్రతి ఒక్కళ్ళు మొక్కలను పంచి, పెంచితే ఆరోగ్యం, ఆర్థికం అదే వస్తుందన్నారు. ప్రపంచం మొత్తానికి ఏమైనా, మన గిరిజన జిల్లా భద్రాద్రి కొత్తగూడెం సేఫ్ గా ఉంటుందన్నారు. మన జిల్లాలో సగం భూభాగం అడవులతో నిండిపోయి ఉందని, అదే మనకు రక్షణగా నిలుస్తుంది అన్నారు. ఈరోజు దేశం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ ఆయన లాంటి త్యాగాలు ఎవరూ చేయాల్సిన అవసరం అంత లేదని, కేవలం ఒక్కొక్కరు ఒక మొక్క నాటితే దేశ ప్రజలు అందరూ చల్లగా ఉంటారన్నారు. అనంతరం ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ.. ఆరోగ్యం మహాభాగ్యంగా జీవించాలంటే విద్యార్థులు తల్లిదండ్రులు మొదటి మార్పు రావాలని ఆయన సూచించారు. శారీరక ఆరోగ్యముతో పాటు మానసిక ఆరోగ్యానికి ప్రాధాన్యత నివ్వాలని పనికివచ్చే వాటికి వాడితే మానసిక ఆరోగ్యం దానంతట అదే వస్తుందని తెలిపారు. అనంతరం సింగరేణి లో ఉద్యమ నాయకుడిగా పనిచేసి ఇటీవల రిటైర్మెంట్ పొందిన ఆశ్రమ



వ్యవస్థాపకులు జయరాజుని ప్రకృతి ఆశ్రమం సభ్యులు, వచ్చిన అతిథులు ఘనంగా సత్కరించి సన్మానించారు. ఇంతమంచి కార్యక్రమాన్ని గత పది సంవత్సరాలుగా నిర్వహించి, పదో మహాసభను విజయవంతం చేసినందుకు కో ఆర్డినేటర్ సుగుణా రావు శోభారాణి వారి కుటుంబ సభ్యులను అతిథులు ఘనంగా సన్మానించి, సత్కరించారు ఈ కార్యక్రమంలో జల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు దుశర్ల సత్యనారాయణ, తెలంగాణ ఆక్యుపంచర్ ఆకు ప్రెషర్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ (తాపా)సహాయ కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్తెంబరేణి, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సంఘం వెంకట పుల్లయ్య, మహమ్మద్ ముస్తఫా, పర్వీన్ ముస్తాఫా, దయానంద సాగర్, బంగారు శంకర్, కేహెచ్ ప్రసాద్, కమల రాణి, ఆవుల శ్రీకాంత్, ఎల్దండి పూర్ణచంద్రరావు, నంది శశి కుమార్, శ్రీరంగం సంపత్ కుమార్, కొండ జంపన్న తదితరులు పాల్గొన్నారు. కాగా మహాసభల్లో ప్రకృతి ఆశ్రమం కోఆర్డినేటర్ గా సుగుణా రావు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులుగా 50 మందిని ఎన్నుకున్నారు.

# ప్రాథమిక విద్యతోనే భవిష్యత్తుకు పునాది

**- వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఏఐ పాఠాలు**

**ఎంఈఓ జగన్**

టేకులపల్లి, మార్చి 24 - ప్రభాతవార్త:



ప్రాథమిక స్థాయిలోనే పిల్లల్లో విద్యా భోధనపునాదిగా మారుతుందని టేకులపల్లి ఎంఈఓ ఎ.జగన్ అన్నారు. సోమవారం బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఐదో తరగతి విద్యార్థులకు ఫేర్వెల్ ఫంక్షన్ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని ఉచితంగా ఇస్తున్నారని, గతంలో కంటే ఎన్నో మార్పులు వచ్చాయని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్(ఏఐ) ద్వారా విద్యాబోధన జరుగుతుందని, ఈ అవకాశం ద్వారా విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులను, సర్టిఫికెట్లను అందజేశారు. స్కూల్ హెచ్ఎం ఎం. జ్యోతిరాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టీచర్లు జర్పల పద్మ, నీరజ షారోన్, సి ఆర్ పి అబ్బయ్య పాల్గొన్నారు.

# క్రీడాకారుల పతకాలు పంట



కొత్తగూడెం టౌన్, మార్చి 24 - ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్, కొల్లూర్, గౌడియం స్పోర్ట్స్ స్కూలు లో నిన్న ముగిసిన రాష్ట్ర అథ్లెటిక్స్ పోటిలలో కొత్తగుడెం కి చెందిన న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ క్రీడాకారులు జె. దిక్షత్ 100మీ పరుగు పందెంలో బంగరు పతకం, ఎమ్. సింధూ 100మీ పరుగు పరుగు లో రజిత పతకం సాధించారు, పథకాలు సాధించిన క్రీడాకారులను కొత్తగూడెం డిఎస్పి షేక్ అబ్దుల్ రెహమాన్ గారు మరియు డాక్టర్ బి ఎస్ రావు గారు క్రీడాకారులకు పతాకలు ఇచ్చి అభినందనలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ ప్రెసిడెంట్ ఎండీ. బాబ్జి సీనియర్ వెటరన్ క్రీడాకారులు సముద్రాల శ్రీనివాస్, కోచ్ లు ఎమ్.నరేష్ డి.మల్లికార్జున రావు డి.సుష్మాబాయి పాల్గొన్నారు.




# పాఠశాలల్లో మౌలిక వసతులకు స్వచ్ఛందంగా ముందుకు రావాలి: కొత్వాల

పాల్వంచ టౌన్, మార్చి 24 - ప్రభాతవార్త:



పాఠశాలల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు స్వచ్ఛందంగా ముందుకు రావాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధి జగన్నాథపురంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఎన్ఆర్ఐ వాసవి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికాకు చెందిన పుస్తక మిత్ర ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయురాలు దుర్గా శైలజ విజ్ఞప్తి మేరకు 40 వేల రూపాయల విలువ గల పుస్తకాలను కొత్వాల శ్రీనివాసరావు చేతుల మీదగా పాఠశాల యాజమాన్యానికి అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో అన్ని వర్గాల ప్రజలు ముందుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, పాఠశాల ఇంచార్జి హెచ్ఎం బాల్య, ఉపాధ్యాయులు భవాని దేవి, పాపారావు, మాధవి, మని, కావూరి శ్రీనివాసరావు, దుర్గా శైలజ, వెంకటరెడ్డి, వెబ్కాతమ్మ, అరుణ, రాణి వేదకుమారి, సత్యవతి, గంగ, మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, నందా నాయక్, గ్రామ పెద్దలు కోండం పుల్లయ్య, బండపల్లి వెంకటరమణ, బాదార్ల జోషి, బానోత్ బాలాజీ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల పట్ల ఆకర్షితులైతే చెడువ్యసనాలు దూరం

**- రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ రూరల్, మార్చి 24 - ప్రభాతవార్త:

యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలనీ, తద్వారా చెడువ్యసనాలకు దూరం కావాలని రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలం పరిధిలోని దంతెలబోర, గంగాదేవిగుప్పలో యూత్ ఆధ్వర్యంలో 5 మండలాల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించారు. సోమవారం టోర్నమెంట్ లో గెలుపొందిన విజేతలకు కొత్వాల బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ నేటి యువత చెడువ్యసనాలకు లోనై, తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారనీ, కుటుంబాలు వీడిన పడుతున్నాయని అన్నారు. వారు క్రీడల పట్ల ఆకర్షితులైతే చెడువ్యసనాలు దూరం అవుతారన్నారు. క్రీడలు యువతకు ఎంతో స్ఫూర్తినిస్తాయనీ, ఆరోగ్యవంతమైన క్రీడలు నీటి యువతకు ఎంతో అవసరం అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో గిశిదిది సభ్యులు నాగా సీతారాములు, ఆర్టీఏ మెంబెర్ బాదార్ల జోషి, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు, పైడిపల్లి మహేష్, బోధా శ్రీలతా రెడ్డి, పలిబోయిన నాగరాజు, కోండ్రు ప్రసాద్, ఉండేటి శాంతివర్ధన్, వెంకట్, బానోత్ బాలాజీ, అరుణా రెడ్డి, మదార్, బోధా నర్సిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# రైతన్నలను విస్మరించిన ప్రభుత్వాలు కనుమరుగవటం కాయం

- కాంగ్రెస్ పార్టీ నమ్మి ఓటేస్తే రైతులను నట్టేట ముంచారు
- హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ పాలకులు
- విలేకరుల సమావేశంలో కొండబాల ,లింగాల ధ్వజం



**చింతకాని ప్రభాతవార్త మార్చి 24 :**

రైతన్నను విస్మరించిన ప్రభుత్వాలు రాష్ట్రంలో కనుమరుగవటం ఖాయమని చరిత్రలో చరిత్ర చెబుతుందని మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండపల్లి కోటేశ్వరరావు పేర్కొన్నారు మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం సోమవారం నిర్వహించారు ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటేస్తే రైతులను నట్టేట ముంచారని మండిపడ్డారు రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు పరచకుండా ఎగనామం పెట్టిందన్నారు. వరంగల్లు బహిరంగ సభలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ రైతు డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. రైతు భరోసా కనీసం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చెయ్యలేదన్నారు. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు మంత్రులు ఇప్పటివరకు కూడా రాష్ట్రవ్యాప్తంగా 50 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారన్నారు. రెండు లక్షల పైబడిన బ్యాంకు రుణాలు ఉన్న రైతులు అప్పు చెల్లిస్తే వారి రుణాలు కూడా మాఫీ చేస్తావని మాయమాటలు చెప్పి చేతులెత్తేయటం సిగ్గుచేటు అన్నారు . కానీ ఇప్పుడు 2 లక్షల లోపు రుణాలు మాత్రమే మాఫీ చేస్తామని చెప్పడం రైతులను మోసం చేయటమేనన్నారు. వీటితోపాటు రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు కౌలు రైతులకు మహిళలకు ఏడాదికి 15000 రూపాయలు చెల్లిస్తామని చెప్పి ఇప్పుడు ఆ మాట ఆ పథకాల అమలు కోసం చేర్చలేదన్నారు. నాడు కెసిఆర్ ప్రభుత్వంలో ప్రతి రైతుకు ఎకరాకు పదివేల రూపాయలు రైతుబంధు పథకం అమలు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం 15000 చెల్లిస్తామని అబద్దాలు చెప్పారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు 12000 మాత్రమే జమ చేస్తామని చెప్పి అది కూడా రైతు ఖాతాల్లో జమ చేయలేదన్నారు. కళాశాలకు వెళ్లే విద్యార్థినిలకు స్కూటీలు ఇప్పిస్తామని చెప్పి సైకిల్ కూడా ఇచ్చిన దాఖలాలు లేవు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు ప్రస్తుతం నమ్మే పరిస్థితిలో లేదన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టడానికి వెనకాడమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అమలు చేయడంలో నిర్లక్ష్యం చేయకుండా పథకాలు అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజు మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, నాయకులు మంకెన రమేష్, బొడ్డు వెంకట రామారావు, జావీద్, వేముల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా బయ్యారం రహదారి

- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు



**మధిరరూరల్, మార్చి 24, ప్రభాతవార్త:**

మధిర మునిసిపాలిటీ పరిధిలోని మడుపల్లి గ్రామం నుంచి బయ్యారం వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డు అత్యంత ప్రమాదకరంగా తయారైంది. గత ఏడాది సెప్టెంబరు నెలలో కురిసిన వర్షాలకు ఈ రహదారి రెండువైపుల కోతకు గురైంది. దీంతో ఎప్పుడు ఏప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

మడుపల్లి నుంచి బయ్యారం మీదుగా బోనకల్ మండలం మోటమర్రి వెళ్లేందుకు ఈ రహదారి ఎంతో సౌకర్యంగా ఉంటుంది. ప్రస్తుతం రైల్వే మూడోలైన్ పనులు జరుగుతుండటంతో ఈ రహదారిలో నిత్యం మట్టి టిప్పర్లు, లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. ఎదురెదురుగా వాహనాలు వచ్చిన సమయంలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. రాత్రుల సమయాల్లోనైతే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుందని వాహనదారులు వాపోతున్నారు. వర్షాలకు రోడ్డు రెండువైపులా కోతకు గురికావడంతో ఎదురెదురుగా టిప్పర్లు, లారీలు వచ్చిన సమయంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి కోతకు గురైన ఈ రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోండి

- ఎంఈఓ వీరపనేని శ్రీనివాసరావు



**చింతకాని, ప్రభాతవార్త మార్చి 24:**

ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ వీరపనేని శ్రీనివాసరావు విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని ప్రొద్దుటూరు పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని ఆట వస్తువులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య బోధించేందుకు నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉన్నారని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతోపాటు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందజేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివిన విద్యార్థులు తమ ప్రతిభను చాటి ఉన్నత స్థానాల్లో నిలిచి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు సమర్ధవంతమైన విద్యా నైపుణ్యాలు కలిగి ఉన్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకోవాలని సూచించారు. అన్ని విధాలుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యానందిస్తున్న నేపథ్యంలో ప్రైవేట్ పాఠశాల మోజులో పడి డబ్బులను వృధా చేసుకోవద్దని తల్లిదండ్రులకు సూచించారు. మరికొద్ది రోజుల్లో పదవీ విరమణ చేయనున్న ఎంఈఓ శ్రీనివాసరావుని పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవరకొండ సైదులు, ఉపాధ్యాయులు కృష్ణారావు,సరళ,శ్రీనివాస రావు ప్రభాకర్, విజయలక్ష్మి,అంగన్వాడి ఉపాధ్యాయులు సులోచన పాల్గొన్నారు.

# స్నేహాంజలి మండల సమైక్య పర్యటన గోడౌన్స్ మెయింటెన్స్ బాధ్యతలు గ్రామ సమైక్యల కొరకు

**బోనకల్,ప్రభాతవార్త:**



బోనకల్ మండల కేంద్ర పరిధిలో గల చొప్పకట్లపాలెం గ్రామపంచాయతీ నందు ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 220 లో 12 ఎకరాల భూమిని గ్రామ సమైక్యలకు గోడౌన్స్ నిర్మాణం మరియు నిర్వహణ నిమిత్తం ప్రభుత్వ భూమిని అప్పగించుటకు స్నేహాంజలి మండల సమైక్య పర్యటించింది ఈ కార్యక్రమంలో ఏపిఎం, చొప్పకట్లపాలెం మాజీ సర్పంచ్ ఎర్రంశెట్టి సుబ్బారావు, గ్రామ పెద్దలు, గ్రామ సమైక్య మెంబర్స్ పాల్గొన్నారు




# గ్రామీణ వైద్యులను రక్షించాలని జాన్ వెస్లీకి వినతి

**బోనకల్, ప్రభాతవార్త :**



గ్రామీణ వైద్యుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర సిపిఎం కార్యదర్శి జాన్ వెస్లీ కి గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు షేక్ హుస్సేన్, కొంగర గోపి లు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో గ్రామీణ వైద్యులకు శిక్షణ, గుర్తింపు కల్పిస్తామని హామీ ఇచ్చారని, కానీ ప్రభుత్వం విస్మరించినట్లు వెస్లీకి తెలిపారు. గ్రామీణ వైద్యులపై టిజిఎంసి, ఐఎంఏ కక్షపూరితంగా దాడులు చేస్తూ వేధిస్తున్నారని, కనీసం ప్రథమ చికిత్స కూడా చేయలేని పరిస్థితి నెలకొన్నదని ఆయనకు తెలిపారు. ప్రథమ చికిత్స చేసేందుకు గ్రామీణ వైద్యులకు హక్కును కల్పించాలని కోరారు. గ్రామాల్లో సీనియర్ గ్రామీణ రైతులకు పల్లె దవాఖానాలో వైద్యులకు సహాయకులుగా నియమించాలని పేర్కొన్నారు. గ్రామీణ వైద్యులు దశాబ్దాలుగా గ్రామాల్లో ప్రథమ చికిత్సలు అందిస్తూ వేరొక పని చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందని, ఇటువంటి సందర్భంలో తమరిని వైద్య వృత్తికి దూరం చేయొద్దని కోరారు. నిత్యం గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ మానసికంగా, శారీరకంగా దెబ్బతింటూ పగలనకా రాత్రనకా వైద్య సేవలు అందిస్తూ ప్రాణదాతగా గ్రామీణ వైద్యులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, 50 సంవత్సరాలు నిండిన గ్రామీణ వైద్యులకు పెన్షన్ ప్రభుత్వం అందించాలని కోరారు. పై సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జాన్ వెస్లీకి అందజేసి గ్రామీణ వైద్యులను కాపాడాలని కోరారు.

# ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్స్ జారీ చేయాలి: టీఎస్ యుటిఎఫ్

**బోనకల్. ప్రభాతవార్త :**




సమగ్ర కుటుంబ సర్వేలో గత నవంబర్ నెలలో సెలవు రోజుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్స్ జారీ చేయాలని కోరుతూ టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం నాడు మండల తాసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు. రామకృష్ణ మాట్లాడుతూ గత సంవత్సరం నవంబర్ నెలలో సమగ్ర కుటుంబ సర్వేలో సెలవు రోజుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు డ్యూటీ సర్టిఫికెట్స్ జారీ చేయాలని అదేవిధంగా రెమ్యూనరేషన్ చెల్లించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల అధ్యక్షులు చిన్న రంగారావు, మండల ఉపాధ్యక్షులు పి. గోపాలరావు, కోశాధికారి జల్లా కోటయ్య, సోషల్ మీడియా కన్వీనర్ నరేంద్ర సింహ, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ కె. పద్మావతి, ఉపాధ్యాయులు ప్రశాంత్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పేమెంట్స్ కోసం కాంట్రాక్టర్ల నిరీక్షణ

**-నిధులు విడుదల చేయని ప్రభుత్వం**
**-మండలంలో 24 ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తైన పనులు**
**-పెండింగ్లో సుమారు కోటి రూపాయల పనుల బిల్లులు**
**-పాఠశాలలకు తాళాలు వేస్తామంటున్న బాధితులు?**



కారేపల్లి మార్చి 24 ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని లక్ష్యం మంచిదే కానీ పనులు పూర్తిచేసి నెలలు దాటుతున్న బిల్లులు చెల్లింపుల్లో జరుగుతున్న తీవ్ర జాప్యం పలువురు మాజీ సర్పంచులకు ఆర్థికపరంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పలువురు పనులు ప్రారంభించినప్పుడు సర్పంచులుగా కొనసాగిన వారు నేడు మాజీ లయ్యారు దీంతో చేసిన పనులకు బిల్లులు చెల్లింపులు ఎన్ని నెలలు పడుతుందోనని ఆందోళన చెందుతున్నారు



సింగరేణి మండలం లో మన ఊరు మనబడి కార్యక్రమానికి సంబంధించి పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలని జిల్లా అధికారులు ఆదేశించిన మేరకు సంబంధిత కాంట్రాక్టర్లు అప్పులు చేసి పనులు పూర్తి చేశారు అయితే నిధుల విడుదలలో తీవ్ర జాప్యం జరుగుతుండడంతో పూర్తయిన పనులకు పైకము వడ్డీలకు తీసుకువచ్చి పూర్తి చేస్తే బిల్లుల చెల్లింపులో ఎందుకు జాప్యం జరుగుతుందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ నెలాఖరులోపు బిల్లులు చెల్లించకపోతే పాఠశాలలకు తాళాలు వేసి ఆందోళన చేపట్టాల్సిన పరిస్థితి నెలకొంటుందని తెలిపారు దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలంలో మన ఊరి మనబడి కార్యక్రమం కింద మండలంలో 42 పాఠశాలల్లో 24 ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన పనులు పూర్తయ్యాయి ప్రస్తుతం కొన్ని పాఠశాలల్లో పనులు నిర్వహిస్తున్నారు కాగా చేసిన పనులకు సంబంధించి సుమారు కోటి రూపాయలకు పైగా ప్రభుత్వం బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగాప్రభుత్వ పాఠశాలల రక్షణకు ప్రహరీల, నిర్మాణం తాగునీటి సౌకర్యం, వంట గదులు, ఫ్లోరింగ్, విద్యుత్ సౌకర్యం, మూత్రశాలలు, ఫర్నీచర్, మధ్యాహ్న భోజనం చేసేందుకు డైనింగ్హాల్స్ నిర్మాణం, మౌలిక వసతుల కల్పనకు సర్కార్ నిధులు మంజూరు చేసింది. జాతీయ ఉపాధిహామీ పథకం నిధులను ఈ పనులకు కేటాయించారు. పేరుపల్లి రెండు ప్రాథమిక పాఠశాలలో పనులు పూర్తి చేసిన మాజీ సర్పంచ్ అజ్మీర నాగేశ్వరరావుకు 13 లక్షల రూపాయలకు పైగా పెండింగ్ బిల్లులు రావలసి ఉంది ఇప్పటివరకు కేవలం మూడు లక్షల 4000 రూపాయలకు వచ్చినట్లు తెలిపారు అదేవిధంగా సూర్య తండ మాజీ సర్పంచ జర్పుల శాంతికు 8 లక్షలకు పైగా భాగ్యనగర్ తండా సర్పంచి ఇస్లావత్ సుజాత బన్సీలాల్ సుమారు 12 లక్షల పైగా పూర్తి చేసిన పనులకు బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది ఇకపోతే కొన్ని పాఠశాలలకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరుగుతుండడంతో అసంపూర్తి పనులు జరిగాయి ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పూర్తయిన పనులకు బకాయిలు చెల్లించడంతోపాటు అసంపూర్తిగా ఉన్న పనులను పాఠశాలలో ప్రారంభించే లోపు పూర్తి జాగేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారి జయరాజును వివరణ అడగ్గా 24 పాఠశాలల్లో మన ఊరు మన బడి కింద ప్రారంభించిన పనులు పూర్తయ్యాయని పెండింగ్ బిల్లులు రావాల్సి ఉంటుందన్నారు.

# జిల్లా ఎస్పీ రోహిత్ రాజును అభినందించిన సిఆర్పిఎఫ్ అధికారులు

కొత్తగూడెం క్రైం, మార్చి 24 – ప్రభాతవార్త:

ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పార్లమెంట్ ఎన్నికలు సజావుగా జరిగేలా కృషి చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజును సిఆర్పిఎఫ్ అధికారులుఅభినందించారు. సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ చారుసిన్హా చేతుల మీదుగా డీజి డిస్క్, ప్రశంసా





పత్రాన్ని జిల్లా ఎస్పీ అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులు,సిబ్బంది, ఇతర శాఖల అధికారులను సమన్వయం చేస్తూ గడచిన పార్లమెంటు ఎన్నికలను సజావుగా జరిగేలా కృషిచేసినందుకు సిఆర్పిఎఫ్ ఐజిపి చారుసిన్హా ప్రత్యేకంగా అభినందనలు తెలిపి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. సోమవారం హైదరాబాదులోని సిఆర్పిఎఫ్ సౌత్ సెక్టార్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు వీటిని స్వీకరించారు. నిషేధిత మావోయిస్టు ప్రభావిత జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లను చేసి సమర్థవంతంగా పార్లమెంట్ ఎన్నికలను పూర్తి చేసినందులకు గాను ఈ గుర్తింపు లభించింది. జిల్లాలో విధులు నిర్వర్తించే పోలీస్ అధికారులు, సిబ్బంది సమిష్టి కృషి వల్లనే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా పూర్తి చేయగలిగామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారు

**-కెసిఆర్ ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూములు,మంజూరైన డంపింగ్యార్డులను ప్రారంభించి గొప్పలు చెప్పడం హాస్యాస్పదం**
**-బిఆర్ఎస్ నేత రావులపల్లి రాంప్రసాద్**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కొలిపోయారని గత ప్రభుత్వంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు మూడు రంగుల జండా కలర్లు వేసి మా ప్రభుత్వంలో ఇచ్చాం, మేము కట్టాం అని గొప్పలు చెప్పడం చాలా హాస్యాస్పదంగా ఉందని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ ఎద్దేవా చేశారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లోని ఆ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ..గత ప్రభుత్వంలో భద్రాచలం పట్టణ ప్రజలకు డంపింగ్ యార్డ్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించి నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వం అని, దాన్ని కూడా ప్రారంభించి మేమే



చేశామని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని 15 నెలల కాలంలో కాంగ్రెస్ భద్రాచలం పట్టణాభివృద్ధికి శాశ్వత పరిష్కారం ఏమి చూపిందని రావులపల్లి రాంప్రసాద్ విమర్శించారు. నియోజవర్గ ప్రధాన రహదారులు అధ్వానంగా తయారయ్యాయని, దుమ్ముగూడెం మండలం తూరుబాక గ్రామంలో వంతెన కూలిపోయి ఇప్పటికి ఏడుగురు మరణించారని, వెంకటాపురం మండలంలో ఇసుక లారీల లోడు తట్టుకోలేక మరో వంతెన కూలిపోయిందని, కనీసం నూతనంగా వంతెనలు నిర్మాణానికి అధికార ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ చర్యలు తీసుకోవడం లేదని, డైవర్షన్ రోడ్లు వేసి డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. కెసిఆర్ ప్రభుత్వంలో రూ.38 కోట్ల రూపాయలతో కరకట్ట నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే పనులు మధ్యలోనే ఆగిపోయాయని, కనీసం ఒక రూపాయి కూడా అదనంగా కాంగ్రెస్ ప్రభుత్వం కరకట్ట మీద ఖర్చు చేయలేదని అన్నారు. కేవలం గత ప్రభుత్వం నిర్మించిన భవనాలు గత ప్రభుత్వం వేసిన రోడ్లు తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కారం చేయాలని, అంతేగాని ఈ ప్రచార ఆర్భాటాలు తగ్గించి ప్రజలపై దృష్టి పెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్, మండల పార్టీ కో. కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల పార్టీ సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ కుమార్,దుమ్ముగూడెం మండల నాయకులు బొల్లి వెంకటరావు, కాలువ పూర్ణయ్య, కొత్త మల్లేష్, భక్తుల నరసింహులు, అంబటి కర్ర కృష్ణ, ఇమంది నాగేశ్వరరావు, మొరాల డానియల్ ప్రదీప్,ఖాదర్, కొలిపాక శివ,మోహన్ రావు తదితరులు ఉన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర స్వామి వారి 16 రోజులు పండగ

సత్తుపల్లి మార్చి 24 ప్రభాత వార్త :



సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురి ఏడవ వీధిలో ఇటీవల నూతనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం జరిగిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో 16 రోజుల పండుగ సోమవారం అత్యంత ఘనంగా వైభవంగా ఆలయ కమిటీ బాధ్యులు ద్రోణం రాజు మల్లికార్జున శర్మ ప్రతిష్ట కమిటీ చైర్మన్ వందనపు సత్యనారాయణ గ్యాస్ దేవాలయ వ్యవస్థాపకులు రాగాల చంద్రారెడ్డి ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ఆలయంలో ఉదయం గోవింద నామస్మరణతో యాగశాల ప్రదర్శన, దూప దీప నైవేద్య సమర్పణ, పంచామృత అభిషేకం, స్వామివారికి సహస్ర నామార్చన తదితర పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు దాతలకు మహా అన్నదాన ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. 16 రోజుల పండుగ సందర్భంగా రాత్రి స్వామి వారి సన్నిధిలో సహస్రనామార్చన పూజా కార్యక్రమాన్ని భక్తులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. స్వామివారి సన్నిధిలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అల్పాహార విందును భక్తులకు ఏర్పాటు చేయడం జరిగింది.

# రామయ్య సేవలో తమిళనాడు హై కోర్టు న్యాయమూర్తి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని సోమవారం తమిళనాడులోని మద్రాస్లో గల హై కోర్టు న్యాయమూర్తి శివజ్ఞానం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. భద్రాచలం చేరుకున్న ఈయనకు జ్యుడిషియల్ ఫస్ట్క్లాస్ ఆఫ్ మేజిస్ట్రేట్ భద్రాచలం న్యాయమూర్తి శివనాయక్, పట్టణ సీఐ బరపాటి రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకోగానే దేవస్థాన పర్యవేక్షకులు లింగాల సాయిబాబా, కత్తి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ శ్రీనివాస్లు దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠంను దర్శించుకుని అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అంతరాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థానం అధికారులు శాలువాతో సత్కరించి, శ్రీస్వామి మెమోంటో, పట్టువస్త్రాలు, మహాలడ్డూప్రసాదం, కళ్యాణ అక్షింతలను బహూకరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.



# ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

**-విన్నర్గా కొత్తూరు -ఏ టీం**

దుమ్ముగూడెం,ప్రభాతవార్త :దుమ్ముగూడెం మండలం గౌరారం గ్రామం లో గౌరారం గ్రామస్తులు,యువత సహకారంతో గత నెల ఫిబ్రవరి 18.2025 నుంచి సోమవారం వరకు కొనసాగినదుమ్ముగూడెం,చర్ల రెండు మండల క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. విన్నర్ టీమ్గా కొత్తూరు -ఏ. మొదటి



బహుమతిరూ.50000లు, షీల్డ్,రన్నర్ టీమ్గా పైడాకులమడుగు రెండోవ బహుమతి రూ.30వేలు అండ్ షీల్డ్,మూడోవ స్టానం పెద్ద నల్లబెల్లి రూ.20వేలు అండ్ షీల్డ్, నాలుగవ స్థానం సుబ్బారావుపేట రూ.10వేలు అండ్ షీల్డ్లను గెలుచుకున్నారు. ఈ కార్యక్రమం లో నిర్వాహకులు.కణితి రాముడు, ఉయిక రమేష్,శీలం వెంకటేష్, బుద్దుల జంపన్న, సోడి రాజు,శీలం సంతోష్ గ్రామ పెద్దలు మడకం అదయ్య, సున్నం గంగరాజు,మడివి నారాయణ, శ్యామల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజావాణి కార్యక్రమంలో**

**పాల్గొన్న కలెక్టర్**

**ఖమ్మం, మార్చి 24, ప్రభాతవార్త**

ప్రజా సమస్యలను అధికారులు సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. ముదిగొండ మండలం సువర్ణపురం గ్రామానికి చెందిన వేల్పుల వెంకట రామారావు తాను ఓం శ్రీ సాయి బాలాజీ సెక్యూరిటీ సంస్థ నందు ఫీల్డ్ ఆఫీసర్ గా పని చేస్తున్నానని, డిసెంబర్, జనవరి సంబంధించిన జీతం రాలేదని, తన జీతం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డీ విభాగానికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం టేకులపల్లి కేసిఆర్ టవర్స్ కు చెందిన కే. లక్ష్మణ్ తన బాబు సెంచరీస్కూల్ లో 4వ తరగతి చదువుతున్నారని, స్కూల్ యాజమాన్యం తన బాబుని చిన్నచూపు చూస్తుందని, ఫీజు కట్టలేదని వేధిస్తుందని, సెంచరీ స్కూల్ పై చర్యలు



తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నేలకొండపల్లి మండలానికి చెందిన రిపోర్టర్లు బైరం ప్రసాదరావు, హనుమంతరావు, శివ రాజు సతీష్ సింగారెడ్డి పాలెం రెవిన్యూ పరిధి సర్వే నెంబర్ 159 లో పది మంది విలేకరులకు ప్లాట్లు పంపిణీ చేశారని, జాతీయ రహదారిలో 7 ప్లాట్లు పోగా, 3 మిగిలాయని, వాటిలో తహసిల్దార్ ప్రభుత్వ భూమి అని బోర్డులు పెట్టారని, వీటిని పరిశీలించి భూమి తమకు తిరిగి కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్



నేలకొండపల్లికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా క్షయ నిర్మూలన అధికారి**

**డాక్టర్ వరికూటి సుబ్బారావు**

**ఖమ్మం మార్చి 24, ప్రభాతవార్త**

జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికూటి సుబ్బారావు అధ్యక్షతన సోమవారం జిల్లా ప్రధాన ఆసుపత్రి లో జాతీయ క్షయ నిర్మూలన దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతిబాయి , జిల్లా పంచాయతి అధికారి ఆశాలత , ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరావు , ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపెరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ , ఎం సి హెచ్ విబాగం సూపరింటెండెంట్ డాక్టర్ బాబు రత్నాకర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్, ఎల్ సి డి ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రామారావు, మలేరియా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ, ఏ ఆర్ టి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మోహన్ రావు హాజరు అయ్యారు. క్షయ నిర్మూలన గురించి జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ వరికుటి సుబ్బారావు క్షయ వ్యాధి లక్షణాలు గురించి వివరించారు. 2 వారాలకు మించి దగ్గు, రాత్రి పూట చమటలు పట్టడం, ఆకలి మందగించటం వంటివి క్షయ వ్యాధి లక్షణాలనీ సూచించారు. పైన తెలిపిన లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ఆరోగ్య కేంద్రం వద్ద ఉచితంగా తెమడ పరీక్ష చేయించుకోవాలి అన్నారు. టి.బి నిర్ధారణ అనంతరం ఉచితంగా టి.బి మందులు ఆశ



కార్యకర్తల ద్వారా నేరుగా మీ ఇంటికి పంపించటం జరుగుతుందని తెలిపారు. అంతే కాకుండా పోషకాహార నిమిత్తం ప్రతి నెల రు.1000 క్షయ రోగి యొక్క బ్యాంక్ అకౌంట్స్ లోకి జమ చెయ్యడం జరుగుతుందని వివరించారు. క్షయ నిర్మూలన కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లాలో ఇప్పటి వరకు 35 గ్రామ పంచాయితీలను క్షయ రహిత గ్రామ పంచాయతీలుగా డిక్లేర్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. టి.బి నిక్షయ మిత్రగా ముగ్గురు టీబీ వ్యాధి గ్రస్తులకు పోషకాహార కిట్స్ ను వారి పోషణ నిమిత్తం ఒక నెలకు సరిపడ సరుకులను అందించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ క్షయ వ్యాధిని అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని టి బి వ్యాధి లక్షణాలు చికిత్స విధానం గురించి వివరించారు. జిల్లా పంచాయతి అధికారి ఆశాలత మాట్లాడుతూ క్షయ వ్యాధిని అరికట్టడంలో వారి డిపార్ట్మెంట్ తరుపున తమ వంతు బాధ్యతను నిర్వహిస్తామని ప్రతి నెల టీబీ వ్యాధి పైన సమీక్ష కూడా చేస్తామని తెలిపారు. అనంతరం నర్సింగ్ కళాశాల విద్యార్థులు టీబీ వ్యాధి గురించి మాట్లాడారు. టీబీ వ్యాధి గురించి జబ్బు బారిన పడ్డాక తీసుకోవాల్సిన జాగ్రతల గురించి మాట్లాడిన కుమారి సంజనా సతుపల్లి ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ విద్యార్థినికి మొదటి బహుమతిగా 1000 పారితోషికంను జిల్లా క్షయ నివారణ అధికారి అందించారు. కుమారి ఏంజెల్, మమత నర్సింగ్ కాలేజీ ఖమ్మం విద్యార్థినికి రెండవ బహుమతిగా 500 రూపాయలను అందిచారు, వ్యాధి గురించి చక్కని పోస్టర్ తయారు చేసిన మమత మెడికల్ కాలేజీ విద్యార్థిని కుమారి రిద తబస్సుం కి ప్రశంసా పత్రాన్ని అందించారు. టీబీ చాంపియన్ అనగా టిబి వ్యాధి నుండి పూర్తిగా చికిత్స అయిపోయిన వ్యక్తి తనకు టీబీ వచ్చాక ఎలాంటి సమస్యలు వచ్చాయో, ఎలాంటి జాగ్రత్తలు తీసుకున్నారో మందులు వేసుకున్నప్పుడు ఎలా ఉండాలో వివరించారు. ఈ కార్యక్రమంలో మమత కళాశాల నర్సింగ్ విద్యార్థులు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు, అభ్యుదయ నర్సింగ్ కాలేజీ విద్యార్థులు, పులిపాటి నర్సింగ్ విద్యార్థులు, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల సత్తుపల్లి విద్యార్థులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖమ్మం సిటీ



ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్లరల్, ఖమ్మం రూరల్



# ప్రతి జర్నలిస్టు కుటుంబం హెల్త్ కార్డులు పొందాలి

**హెల్త్ కార్డుల జారీ కేంద్రాన్ని ప్రారంభించిన టియుడబ్ల్యూ జే (టీజేఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి**

**ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మూడు రోజులపాటు ప్రత్యేక క్యాంపు**

ఖమ్మం మార్చి24 , ప్రభాతవార్త :



ప్రతి జర్నలిస్టు కుటుంబం తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి.జె.ఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మూడు రోజులపాటు కొనసాగనున్న జర్నలిస్టుల హెల్త్ కార్డు జారీ ప్రక్రియ క్యాంప్ కేంద్రాన్ని ఆయన సోమవారం ప్రారంభించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... కంటికి నిద్ర లేకుండా రాత్రింబవళ్లు విధి నిర్వహణలో ఉంటూ, ఉరుకుల పరుకుల జీవితంలో ఉంటున్న జర్నలిస్టులు తప్పకుండా హెల్త్ కార్డు కలిగి ఉండాలని సూచించారు. ఎవరో వస్తారు.. మరెవరో ఆదుకుంటారో ఆదుకుంటారని వారికోసం ఎదురు చూస్తే ప్రయోజనం ఉండదని, మనకున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఐదు లక్షలు విలువైన వైద్యాన్ని ఉచితంగా ఈ కార్డు ద్వారా పొందవచ్చని, జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు తప్పకుండా హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. మూడు రోజులపాటు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోసం హెల్త్ కార్డుల జారీ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. సెంటర్ వద్ద ఆధార్ కార్డు నెంబర్, దానికి అనుసంధానం అయి ఉన్న ఫోన్ నెంబర్ ఓటిపి చెప్పి వెంటనే హెల్త్ కార్డులు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సంక్షేమం వారి శ్రేయసే ముఖ్యమని అటువంటి కార్యక్రమాలను తమ టీజెఎఫ్ యూనియన్ నిరంతరం ముందు ఉండి పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజెఎఫ్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టిఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, యూనియన్ నాయకులు అంతోటి శ్రీనివాస్, కె. గోవింద్, ఉల్లోజి రమేష్, రోషి రెడ్డి, ఎస్ డి న్యూస్ యాదగిరి, పిసి డబ్ల్యు నరేష్, జీకే న్యూస్ నరేష్, కంప్యూటర్ టెక్నికల్ ఇంచార్జ్ వెంకట్, అశ్విని తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ గ్రావెల్, ఇసుక దందా

- బీటీపీఎస్ రైల్వేలైన్, యాష్ పాండ్‌లకు అక్రమంగా తరలింపు.
- అక్రమంగా తరలిస్తున్న కాంట్రాక్టర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
- ప్రశ్నిస్తే పోలీస్‌ల పేరు చెప్పి బెదిరింపులు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు



మణుగూరు, ప్రభాతవార్త, మార్చి24 ః

మణుగూరు మండలంలో అక్రమ గ్రావెల్, ఇసుక దందాను నిలుపుదలచేయాలని, బీటీపీఎస్ రైల్వేలైన్, యాష్ పాండ్‌ల నిర్మాణం పేరుతో కాంట్రాక్టర్లు మైనింగ్ అక్రమాలకు పాల్పడుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామారాజు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు స్నేహ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెరంటాల చెరువు వద్ద అక్రమంగా గ్రావెల్, గోర్రెపేట్టి వాగులో ఇసుకను తరలిసున్నప్పటికీ ఫారెస్టు, మైనింగ్ అధికారులు పట్టించుకోవట్లేదన్నారు. ఇప్పటికే ఫారెస్టు, ఏడీమైన్స్‌కు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదన్నారు. లక్షల క్యూబిక్ మీటర్ల గ్రావెల్, ఇసుకను అక్రమంగా తరలిస్తున్నారని, కాంట్రాక్టర్లను ప్రశ్నిస్తే పోలీస్‌ల పేరు చెప్పి బెదిరిస్తున్నారని అన్నారు. అధికారుల అనుమతులు లేకుండా లక్షల రూపాయల విలువగల గ్రావెల్, ఇసుక తరలించిన కాంట్రాక్టర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సామాన్యులకు వర్తించే చట్టాలు బడా కాంట్రాక్టర్లకు వర్తించావా అని ప్రశ్నించారు. అక్రమ గ్రావెల్, ఇసుక దందాలో కొందరు అధికారులకు ముడుపులు అందుతున్నాయని, మామూళ్లు తీసుకుంటున్నారని ఆరోపించారు. ఇసుక, గ్రావెల్ ట్రాక్టర్లు పట్టుకుని మాత్రం కేసులు పెడుతన్నారని అన్నారు. ఇప్పటికైన బీటీపీఎస్ రైల్వేలైన్, యాష్ పాండ్ నిర్మాణంలో వినియోగించిన గ్రావెల్, ఇసుకపై జిల్లా, రాష్ట్ర ఉన్నతఅధికారులు సమగ్ర విచారణ జరిపి ఇక్కడి స్థానిక అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయమై సీఈసీకి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ మధ్య గోదావరిలో బీటీపీఎస్ యాష్ పాండ్ నీళ్లు వదుతున్నారు. ప్రజలు ఆనారోగ్యం పాలు ఆవుతున్నారని, గోదావరిలో చేపలు, పశువులు, పక్షులు చనిపోతున్నాయని అన్నారు. ఇంతకు ముందు ఎంవోఎఫ్, ఎన్‌జీటీకి ఫిర్యాదు చేసినా ప్రజలకు చేపలకు, పశువులు పక్షులకు నష్టం జరగవద్దని ఎంవోఎఫ్ అధికారులు చెప్పినప్పటికీ జెన్కో అధికారులు పట్టించుకోవట్లేదన్నారు. అక్రమ గ్రావెల్, ఇసుక తవ్వకాలు, యాష్ పాండ్ నీళ్ల గోదావరిలోకి వదిలిపెట్టిన అంశాలపైన కోర్టులో కేసు వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ గ్రావెల్, ఇసుక క్రకమాలపై జిల్లా కలెక్టర్, ఏడీ మైన్స్ అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి అక్రమాలకు పాల్పడుతున్న కాంట్రాక్టర్‌లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి బోగే చందర్‌రావు, జిల్లా కార్యదర్శి మీసాల దుర్గారావు, బీజేపీ జిల్లా కార్యదర్శి ముత్యాల వెంకటేశ్వరరావు, మణుగూరు మండల.పట్టణ అధ్యక్షులు ఈసాల వెంకటేశ్వర్లు, భిక్షపతి, కార్యదర్శులు మందపాటి మురళి మోహన్‌రాజు, పి. కిషోర్‌బాబు, టి. రవికుమార్‌గౌడ్,మధుసుదన్‌రెడ్డిలు పాల్గొన్నారు.




# బెట్టింగ్ యాప్‌లతో జాగ్రత్త

- కరకగూడెం ఎస్సై రాజేందర్

కరకగూడెం, ప్రభాతవార్త:




యువత ఈజీ డబ్బులకు అలవాటు పడి బెట్టింగ్ లకు మొగ్గు చూపకూడదని,బెట్టింగ్ యాప్ లతో జాగ్రత్తగా ఉండాలని కరకగూడెం ఎస్ఐ రాజేందర్ అన్నారు. సోమవారం కరకగూడెం పిఎస్ లో యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడారు, ప్రస్తుతం ఐపియల్ క్రికెట్ వెల విపరీతంగా డబ్బులు చేతులు మారుతున్నాయి, ఎవరో ఒక్కరు బెట్టింగ్ లో డబ్బులు గెలుచుకున్నారు అనే వెర్రితనంతో మీరు అ వలలో చిక్కుకోవద్దని ఆయన సూచించారు. అలాగె బెట్టింగ్ యాప్స్,ఆన్లైన్ బెట్టింగ్ అడి ఎంతోమంది యువత ప్రణాలు పోగొట్టుకోవడం మనం చూస్తునే ఉన్నాం ఇటువంటి సంఘటనలు మన మండల పరిధిలో జరగకుండా చూడవలసిన భాద్యత మన అందిరిపై ఉందని ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పై ఎక్కువగా ఉందని పిల్లల అవసరాలకు మించి డబ్బులు ఇవ్వకుడాదని అయన తెలిపారు.ఈ బెట్టింగ్ మహమ్మారి వలలో చిక్కుకోని ఎన్నో కుటుంబాలు రోడ్డున్న పడ్డాయని అయన గుర్తుచేశారు.

# మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేలా చర్యలు

- మణుగూరు మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి24 ః





ఒకే ప్యాకేజి రూపంలో మణుగూరు మండలాన్ని మంచి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేలా చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. ఆయన సోమవారం మండలంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పగిడేరు గ్రామంలో జీవో థర్మల్ ప్లాంట్‌ను, అక్కడి వేడి నీటి బుగ్గలను పరిశీలించారు. పగిడేరు జీయోథర్మల్ ప్లాంట్ వెల్‌నెస్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటమన్నారు. మండలంలోని రధంగుట్ట, మణుగూరు ఏరియా డాక్టర్ బీఆర్ఎ అంబేద్కర్ పార్కు, సింగరేణి కోల్‌మైన్స్, కొండాయిగూడెం గోదావరి, పగిడేరు వేడి నీటి బుగ్గలను అన్నింటిని కలిపి ఒకే ప్యాకేజి రూపంలో పర్యాటక కేంద్రంగా తయారు చేసేలా అవసరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## ఇసుక ర్యాంపులు నింబధనల ప్రకారం నడవాలి

ఇసుక ర్యాపులు నియమ నిబంధనల ప్రకారం నడువాలని జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలంలోని సాంబాబయిగూడెం ఇసుక ర్యాంపును సందర్శించి అన్ని రికార్డులను పరిశీలించారు. అన్ని నిబంధనలమేరకే ఇసుర రవాణా జరగాలని, ఓవర్‌లోడ్, జీరో ఇసుక రవాణాకు తావులేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు, టీఎస్ఎండీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదిరావూరికి వాస్తుమిత్ర ప్రదానం

అశ్వాపురం, ప్రభాతవార్త,మార్చి 24:



వాస్తు,జ్యోతిష శాస్త్రాలలో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మండలం లోని మొండికుంటగ్రామానికి చెందిన డాక్టర్ పదిరావూరి శ్రీనివాసాచారి ప్రతిభను గుర్తించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. గతంలోనే దైవజ్ఞరత్న అవార్డుతో, తిరుమల తిరుపతి దేవస్థానం జ్యోతిష జ్ఞానరత్న, స్టేట్ ఛైర్ పర్సన్ అవార్డులు ప్రధానం చేశాయి. ఆదివారం విజయవాడలోని గోల్డెన్ వే హోటల్ లో జరిగిన విశ్వ జ్యోతి జ్యోతిష విజ్ఞాన సంస్థ 15వ వైదిక జ్యోతిష సమావేశంలో భాగంగా శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది పురస్కారాలను పురస్కరించుకొని, వాస్తు సామ్రాట్ పదిరావూరి శ్రీనివాసాచారికి జ్యోతిష విజ్ఞాన సంస్థ సభ్యులు డాక్టర్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు సిద్ధాంతి వైద్య జ్యోతిష పండితులు పుచ్చా శ్రీనివాసరావు, జ్యోతిష విశారద గ్రంథ రచయిత పాలపర్తి శ్రీకాంత శర్మ, శ్రీ కంచి కామకోటి సర్వజ్ఞ పీఠ ఆస్థాన సిద్ధాంతి లక్కా వఝుల విజయ సుబ్రహ్మణ్య సిద్ధాంతి, శ్రీ శృంగేరి శంకర మఠం, శ్రీ మహాలక్ష్మి ఆలయం ధర్మాధికారి ఇంద్రకంటి వెంకట గోపాలకృష్ణ శర్మలు వాస్తు సామ్రాట్ పది రావూరి శ్రీనివాసాచారికి వాస్తు మిత్ర అవార్డు బహుకరించి, సర్టిఫికెట్ అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదిరావూరి వారికి కృతజ్ఞతలు తెలిపారు. మొండికుంట గ్రామ ఖ్యాతిని దేశ,విదేశాల్లో విస్తరింపజేస్తున్న పదిరావూరిని అశ్వాపురం మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మొండికుంట మాజీ సర్పంచ్ ఉప సర్పంచులు మర్రి మల్లారెడ్డి, మేడవరపు సుధీర్, మాజీ ఎంపీటీసీ కమటం నరేష్,కమటం వెంకన్న,తునికేసి సురేందర్ రెడ్డి, తూము సత్యనారాయణ, రెడ్డి మహేష్, కుందూరు శ్రీనివాస్ రెడ్డి, కాసరబాధ సందీప్, రాము, హరీష్ బంధువులు, అభినందించారు.

# మునగ తోటను సందర్శించిన కలెక్టర్

అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 24:



అశ్వాపురం మండలం లోని నెల్లిపాక పంచాయితీ లో మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం లో భాగంగా నెల్లిపాక గ్రామానికి చెందిన ముంద్రు నాగసుధీర్ అనే రైతు తన పొలం వేసిన మునగ తోటను సోమవారం భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు మునగ తోటలు వేయడం వలన రైతులకు వచ్చే రాబడి, మునగ కాయలు అమ్మకం ద్వారా వచ్చే లాభాలు,మునగ ఆకులకు కూడ మార్కెట్ లో మంచి డిమాండ్ ఉన్నదని, జిల్లాలో రైతులు పెద్ద ఎత్తున మునగ సాగు చేపట్టాలని సూచించారు.మునగ పంట అమ్మకం జరిగిన వెంటనే ఆ చెట్టులను సగం కిందకు నరకడం వలన చెట్టు ఇగురులు వేసి మరలా మునగ కాపుకు వస్తుంది అని అన్నారు. మునగ చెట్టును చిన్న చిన్న కొమ్మలు చేసి మరలా భూమిలో నాటుకోవచ్చునని, తద్వారా ఎక్కువ మోతాదులో మునగ పంట లాభాలు రైతులు అర్జించవచ్చు అని అన్నారు. మునగ సాగు చేసే రైతులకు పూర్తి సబ్సిడీ తో ఖర్చులు ఎన్ఆర్ఈజిఏ పథకం ద్వారా రైతులకు అందజేయడం జరుగుతుంది అని అన్నారు.బోరు ఉన్న ప్రతిఒక్క రైతు పంపాండ్ త్రవించుకోవాలని రైతులకు సూచించారు. నెల్లిపాక గ్రామం లో మునగ సాగు చేసే యువ రైతు ముంద్రు నాగ సుధీర్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో అశ్వాపురం ఎంపీడీఓ వరప్రసాద్, ఎంపీవో ముత్యాలరావు, ఏపివో సీతరామయ్య, ఏపిఎమ్ సత్యనారాయణ, నెల్లిపాక సెక్రటరీ వెంకటేశ్వర్లు, మల్లెలమడుగు సెక్రటరీ జ్యోతి రెడ్డి,టిఏ వెంకటేష్ రైతులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం

టేకులపల్లి, ప్రభాతవార్త :



ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులా నగర్ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ మాట్లాడుతూ ఈ సంవత్సరం(2025) అంతానికి క్షయ వ్యాధిని భారతదేశం నుండి తరిమి కొట్టడానికి సమాజంలోని ప్రతి ఒక్కరూ ఈ వ్యాధిపై అవగాహన పెంచుకోవడంతోనే సాధ్యపడుతుందని ఉన్నారు 15 రోజులకు మించి దగ్గు తగ్గినప్పుడు తెమడ రక్తంపడటం జ్వరం ఆకలి లేకపోవడం బరువు తగ్గిపోవడం లాంటి లక్షణాలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్య సిబ్బందిని సంప్రదించి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా చేసే నాణ్యమైన నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని క్షయ వ్యాధి మందులతో పూర్తిగా తగ్గిపోతుందని వ్యాధి పూర్తిగా తగ్గిపోయేంతవరకు ప్రభుత్వమే అత్యంత ఖరీదైన మందులు ఉచితంగా పంపిణీ చేయడంతో పాటు మందులు వాడే కాలానికి పోషకాహార నిమిత్తం నెలకు ..1000 రోగి బ్యాంకు ఖాతాలో వేయడం జరుగుతుందని ఇలాంటి సౌకర్యాలు ప్రైవేట్ ఆసుపత్రిలో ఉండవని వ్యాధి లక్షణాలు ఉన్నవారు మరియు గతంలో క్షయ వ్యాధికి మందులు వాడిన వారు మరియు వారి కుటుంబ సభ్యులు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ మందులు వాడుతూ వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారందరూ కూడా క్రమం తప్పకుండా క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకొని క్షయ వ్యాధి అంతానికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని వైద్యాధికారి కోరారు ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యాధికారిణి విజయశ్రీ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా,టీబి నోడల్ ఆఫీసర్ నాగుబండివెంకటేశ్వర్లు,సూపర్వైజర్లుకౌసల్య సింగ్, గుజ్జా విజయ, ల్యాబ్ టెక్నీషియన్ రాజు నాగలక్ష్మి, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి శైలజ ,రుక్సానా,రజిత ,విజయ ,కిరణ్ కుమారి ,సైదమ్మ ,వెంకటరమణ,ధనసరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## హమాలీ వర్కర్లుగా స్థానికులకు అవకాశం కల్పించాలి

### - రైల్వే డిఆర్ఎమ్‌కు హమాలి వర్కర్ల వినతి

చింతకాని ప్రభాతవార్త మార్చి 24:



పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ రేక్ పాయింట్ హమాలీ వర్కర్లుగా పని చేసేందుకు స్థానికులకు అవకాశం కల్పించాలని హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులు కోరారు. మండల పరిధిలోని పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ తనిఖీ నిమిత్తం వచ్చిన దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మేనేజర్ భర్తేష్ కుమార్ జైనుకు హమాలీ వర్కర్స్ యూనియన్ సభ్యులు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు ఖమ్మంలో రేక్ పాయింట్ల హమాలీ కూలీలుగా పని చేశామని ఖమ్మం నుంచి పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ హమాలీలుగా పని చేసేందుకు పని కల్పించాలని కోరారు రామకృష్ణాపురం పందిళ్ళపల్లి గాంధీనగర్ కాలనీ అనంతసాగర్ కోడుమూరు లచ్చగూడెం గ్రామాలకు చెందిన సుమారు 200 మంది కూలీలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు అదే విధంగా రైల్వే నుంచి ఎరువులు మొక్కజొన్నలు బియ్యం వంటి సరుకులకు ఎగుమతి దిగుమతి చేయుటకు గుడ్ షెడ్ కాంట్రాక్టర్ తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు తెలిపారు రైల్వే స్టేషన్ తనిఖీ.రైల్వే మూడవ లైన్ నిర్మాణ పనులు ముగింపు దశకు చేరుకున్నందున పందిళ్ళపల్లి రైల్వే స్టేషన్ ను దక్షిణ మధ్య రైల్వే సేఫ్టీ కమీషనర్ మాధవి డీఇర్ఎం భర్తేష్ కుమార్ జైన్ సోమవారం తనిఖీ చేశారు.అనంతరం రైల్వే స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు సునీల్ కుమార్ వర్మ సత్య ప్రకాష్ సురంజన్ రెడ్డి శ్రీ నివాస్ రావు గుడేషుర్ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో హమీలీ వర్కర్స్ ఐఎన్టీయూ సి యూనియన్ తిరుపతి గోవిందరావు.మిరియాల నరసింహారావు గాదె అంజయ్య హమీలీలు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

ఇల్లందు, అర్బన్, మార్చ్, 24, ప్రభాతవార్త :



రాష్ట్రంలో బీసీ కులగలన చేసి 42 శాతం రిజర్వేషన్ లను ప్రతిపాదించి, అసెంబ్లీలో తీర్మానం చేసినందుకు సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్ అదేశాల మేరకు సోమవారం ఇల్లందు ఏరియా హాస్పిటల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఐఎన్టియుసీఐ సెంట్రల్ కమిటీ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ, ఐఎన్టియుసీఐ ఇల్లందు ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ పి. కృష్ణమూర్తి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# కార్మికుల పని వేళలు మార్చాలి

ఇల్లెందు, అర్బన్, మార్చి 24 ప్రభాతవార్త:



ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కాంట్రాక్టు కార్మికుల కార్మికుల పని వేళలు మార్చాలని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) రాష్ట్ర అధ్యక్షుడు షేక్ యాకుబ్ షావలి కోరారు. సోమవారం ఇల్లందు ఏరియా జియంకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు మజ్జిగతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, బ్రాంచి కార్యదర్శి కొత్తపల్లి రఘు, రైల్వే యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు రాంబాబు, యాకుబ్ వలి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎల్ఆర్ 126 కొత్త రకం వంగడం రైతులకు ఎంతో లాభదాయకం

కల్లూరు, మార్చి 24, ప్రభాతవార్త



కల్లూరు మండలం, ఎర్రబోయినపల్లి లో వరి ధాన్యం, పిఎల్ఆర్ 126 కొత్త రకం వంగడం రైతులకు ఎంతో లాభదాయకమైన పంట అని ఎర్ర బోయినపల్లి గ్రామ రైతు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోటు అర్జున్ రావు తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కొత్త రకం వరి వంగడం పిఎల్ఆర్ 126, వరి ధాన్యం ( పచ్చివి ) ఎకరం ఒక్కంటికి 70 బస్తాలు లెక్క పంట దిగుబడి వస్తుందని, రైతులకు ఈ రకం విత్తనం వల్ల ఎక్కువగా రైతుకు గిట్టుబాటు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రబోయినపల్లి రైతులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొడ్డపనేని శ్రీనివాసరావు, నల్లగట్ల పుల్లయ్య, శ్రీనివాసరావు, ఆ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# ఖాజా గౌస్‌కు ఘన సన్మానం



ఇల్లందు, అర్బన్, మార్చి 24, ప్రభుతవార్త :

ఏఐసిసి అనుబంధ కిసాన్ ఖేత్ నేషనల్ కో ఆర్డినేటర్ గా నియమితులైన ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ ను సోమవారం 7వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఖాజా గౌస్ మోహినుద్దీన్ కు ఏఐసిసి అనుబంధ కిసాన్ ఖేత్ నేషనల్ కో ఆర్డినేటర్ గా నియమితులవ్వడం సంతోషకరమన్నారు. ఖాజా గౌస్ మోహినుద్దీన్ కు రానున్న రోజుల్లో పార్టీలో మరెన్నో పదవులలో ఉండాలని ఆకాంక్షించారు. ఏజెన్సీ మారుమూల ప్రాంతమైన ఇల్లందు ప్రాంతానికి చెందిన ఖాజా గౌస్ మోహినుద్దీన్ ఏఐసిసి స్థాయిలో పదవి దక్కించుకోవడం 7వ వార్డుకు గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపగాని రాజు గౌడ్, మారగాని శ్రీనివాస్ గౌడ్, యండి. ముజిబ్, కంటె రాజు, సలెంద్ర వెంకన్న, కాటిక శ్రీనివాస్, గడ్డం రాములు, అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన పంచాయతీ కార్యదర్శి ఉప్పు దీప్తి



టేకులపల్లి, మార్చి 24, ప్రభాతవార్త:

టేకులపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో బొడు రోడ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను సోమవారం టేకులపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉప్పు. దీప్తి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ ఆదేశాల ప్రకారం విపరీతంగా ఎండలు పెరిగిపోవడం వాళ్ళ దూర ప్రాంతాల నుండి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దాహార్తి ని తీర్చడానికి అని గ్రామ పంచాయతీ లో చలివేంద్రం లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పడం జరిగింది. కలెక్టర్ ఆదేశాల ప్రకారం టేకులపల్లి గ్రామ పంచాయతీ లో రెండు చలివేంద్రం లు ఏర్పాటు చేశామని కార్యదర్శి దీప్తి తెలిపారు.. ఈ చలివేంద్రం ప్రారంభ కార్యక్రమంలో టేకులపల్లి గ్రామ పంచాయతీ మాజీ ఉప సర్పంచ్ నోముల. కళావతి, తాజా మాజీ వార్డు సభ్యులు నోముల. భానుచందర్, సుజాత, నాగమణి, ఉమ, యన్. నరేష్, చంద్రమోళి, యం. సతీష్, బి. నరేష్ పంచాయతీ సిబ్బంది మూడు. బిచ్చు, ప్రసాద్, చందు తదితరులు పాల్గొన్నారు.

# ధనియాకుల వీరయ్య మృతి తీరని లోటు

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య, రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి**

**- నివాళులర్పించిన మాజీ మంత్రి పువ్వాడ, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ**

**- పరామర్శించిన ఎమ్మెల్సీ తాతా మధు, సండ్ర, బాలసాని**

కామేపల్లి, మార్చి 24 ప్రభాతవార్త :



కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన కొండాయిగూడెం సొసైటీ చైర్మన్ ధనియాకుల హనుమంతరావు తండ్రి ధనియాకుల వీరయ్య మృతి తీరని లోటు అని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యేలు బానోత్ హరిప్రియ, సండ్ర



వెంకట వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డి సి సి బి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మాజీ చైర్మన్ కురాకుల నాగభూషణం అన్నారు.సోమవారం నిర్వహించిన వీరయ్య దశదినకర్మ కార్యక్రమంలో వారు పాల్గొని వీరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హనుమంతరావు కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించారు.అధైర్య పడద్దని అన్నారు.అదేవిధంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి, సొసైటీ ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, మద్దినేని రమేష్ బాబు,దొడ్ల వేణు,బి.అనురా ధ,వీరయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఏఎంసీ చైర్మన్ ఎర్రగర్ల హనుమంతరా వు, బి ఆర్ ఎస్ మాజీ మండల అధ్యక్షులు ఏ.అచ్చయ్య, నాయకులు మూడు కృష్ణ ప్రసాద్ నాయక్, వడియాల కృష్ణారెడ్డి, తీర్థాల చిదంబర రావు, మాజీ సర్పంచ్ జె.లూసి, కాంగ్రెస్ నాయకులు చల్ల మల్లయ్య,నాగండ్ల జగ్గయ్య, భానోత్ నరసింహ నాయక్, గ్రామస్తులు, రాజకీయ పక్షాల శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 24:



మండల పరిధిలోని మల్లెలమడుగు జెడ్పిఎస్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ పరిశీలనలో భాగంగా కలెక్టర్ అన్ని తరగతి గదులను కలెక్టర్ కలియతిరిగారు. ఎలక్ట్రిసిటీ, తాగునీరు తదితర మౌలిక వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. పరీక్షల నిర్వహణ పైన చీఫ్ సూపరింటెండెంట్ కి పలు సూచనలు అందించారు. వార్షిక పరీక్షలకు ఎంతమంది విద్యార్థులు హాజరయ్యారు అనే వివరాలను, పరీక్షా కేంద్రంలోని ఏర్పాట్లను గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు.పరీక్షల నిర్వహణకు సంబంధించిన రికార్డులను, ప్రశ్న పత్రాలు, పరీక్షల అనంతరం జవాబు పత్రాల తరలింపునకు సంబంధించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పరీక్ష కేంద్రాలలోకి ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకుండా నిశితంగా పరిశీలించాలని అన్నారు.ఎక్కడ కూడా కాపీయింగ్‌కు ఆస్కారం ఉండకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కాపీయింగ్‌కు పాల్పడితే మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ చేయాలని నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షలు ముగిసేంత వరకు కూడా ఎంతో అప్రమత్తతతో పకడ్బందీగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ప్రశ్న పత్రాలను తప్పనిసరిగా తగిన పోలీసు బందోబస్తు మధ్య కేంద్రాలకు తరలించాలని, ఎలాంటి తప్పిదాలకు అవకాశం ఇవ్వకుండా పూర్తి పారదర్శకంగా, పక్కాగా పరీక్షలు జరిపించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట పరీక్ష కేంద్రం చీఫ్ సూపర్డెంట్ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్

పినపాక ప్రభాత వార్త, మార్చి 24 :

మండల కేంద్రం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ అద్దంకి నరేష్ సోమవారం పరిశీలించారు.పరీక్షా గదులను తనిఖీ చేసిన అయన గదులలో వెలుతురు ఉండేలా, విద్యార్థులకు తాగు నీటి వసతి ఉండే విధంగా నిర్వాహకులు శ్రద్ధ వహించాలని సూచించారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్,సిబ్బంది పాల్గొన్నారు.

# కాగడాలతో నివాళి

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి24 ః



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) కార్యాలయం వద్ద భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజగురువుల వర్థంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత భగత్‌సింగ్, సుఖ్‌దేవ్, రాజగురువులకు కాగడాలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి సహాయ కార్యదర్శి జి.పుల్లారావు, ఆవుల నాగరాజు, ఆదెర్ల సురేందర్, మేకల ఈశ్వర్, శనిగారపు కుమారస్వామి, సాయిప్రకాష్, శరత్, శివ, రవికుమార్, సందీప్, రవి, రమేష్, ప్రవీణ్, పాపారావు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# క్షయవ్యాధిపై అవగాహన

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి24 ః

మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మణుగూరు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ నిషాంత్‌రావు ప్రజలకు క్షయవ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లకు ఘన నివాళి

దమ్మపేట, మార్చి 24 ప్రభాతవార్త:



సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌లకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముందుగా స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో వారి 94వ వర్ధంతి పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలో కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ తెల్లదొరలను గడగడలాడించిన భగత్‌సింగ్ స్ఫూర్తితో భవిష్యత్ ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, రావుల శోభన్‌బాబు, కొప్పుల శ్రీనివాసరావు, భోగ్యం నర్సింహారావు, కొలికపోగు శ్రీనివాసరావు, మోటేపల్లి ధర్మయ్య, చెన్నుబోయిన బ్రహ్మయ్య, దాట్ల అశోక్ కుమార్, నారపోగు అనిల్‌కుమార్, ప్రశాంత్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాయతీపై వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకోండి

దమ్మపేట, మార్చి 24 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రాయతీపై వ్యవసాయ పరికరాలను అందించడానికి దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందని మండల వ్యవసాయ అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. ఇందుకు గాను పట్టాదార్ పాస్‌పుస్తకం కలిగిన ఎస్సీ, ఎస్టీ, జనరల్ మహిళలు మాత్రమే అర్హులని, పట్టాదార్ పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు, పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటోలు, నేలసారంకు సంబంధించిన సాయిల్ హెల్త్ కార్డు, బ్యాంక్ పాస్‌పుస్తకంతో వ్యవసాయ శాఖ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు దారులు దరఖాస్తు చేసుకున్నఅనంతరం మండల స్థాయిలో నియమించిన కమిటీ సమక్షంలో లబ్దిదారుల ఎంపిక జరుగుతుందని ఇట్టి కమిటీకి కన్వీనర్‌గా మండల వ్యవసాయఅధికారి ఉండగా మెంబర్‌లుగా తహావీల్దార్, ఎంపిడిఓలు వ్యవహరిస్తారని తెలిపారు.

# దమ్మపేట పిహెచ్‌సిలో టిబిడే కార్యక్రమం

దమ్మపేట, మార్చి 24 ప్రభాతవార్త:

మండల కేంద్రం దమ్మపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయవ్యాధి (టిబి) దినోత్సవాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ ర్యాలీలో క్షయవ్యాధి లక్షణాలు మందుల యొక్క ఆవశ్యకత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనిదీప్, డాక్టర్ షఫీక్, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి నిరుద్యోగికి రాజీవ్ యువ వికాస పథకం వర్తింపచేయాలి: భూక్యా

**కొణిజర్ల మార్చి 24 ప్రభాతవార్త:**

రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పథకాన్ని రాష్ట్రప్రభుత్వం హడావిడిగా ప్రారంభించింది.కానీ గత రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ కార్పొరేషన్లలో లక్షలాదిమంది రుణాలు కావాలని దరఖాస్తు చేసుకున్నారు. 201920 సంవత్సరాల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి ఒక్కో కార్పొరేషన్ నుండి అర్హుల లిస్టును ప్రకటించాయని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం తెలిపారు.సోమవారం సిపిఎం కార్యాలయం కొణిజర్ల లో నిర్వహించిన విలేకరుల సమావేశం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ సిపిఎం మండల కార్యదర్శి చెరుకుపల్లి కుటుంబరావు ,మండల నాయకులు మోత్కూరి వెంకటేశ్వరరావు లతో కలిసి నిర్వహించారు , సమావేశంలో భూక్యా వీరభద్రం మాట్లాడుతూ, గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ 30 వేల మందిని లబ్ధిదారులుగా గుర్తించి శాంక్షన్ లిస్ట్ తో పాటు219 కోట్ల రూపాయల చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్తామని హామీ ఇవ్వడంతో లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. ట్రై కార్ తో పాటు ఎస్సీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్లలో సైతం వేలాదిమంది లబ్ధిదారుల శాంక్షన్ లిస్టు చెక్కులను రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపాయి. కోట్లాది రూపాయల బకాయిలను విడుదల చేయకుండా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయకుండానే హడావిడిగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టడం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్లలో శాంక్షన్ అయినా లబ్ధిదారుల్లో తీవ్ర ఆందోళన కలుగుతోంది. వీరందరూ రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి కూడా తీవ్ర ఆటంకాలు ఎదురు అవుతున్నాయని.



ఎందుకంటే రుణం తీసుకోకపోయినా శాంక్షన్ అయినట్టు ఒక్కసారి ఆన్లైన్ దరఖాస్తుల్లో నమోదైన తర్వాత తిరిగి ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్నా రిజెక్ట్ అవుతుంది. దీనితో లక్షలాదిమంది యువత రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాలు పొందకుండా అనర్హులుగా మారే అవకాశం ఉన్నది.రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మంది యువతకు రుణాలు ఇవ్వడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పతకాన్ని ప్రారంభించింది. మార్చి 17 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని హడావిడిగా ప్రారంభించింది.దీనికి 6వేల కోట్ల బడ్జెట్ కేటాయిస్తున్నట్లు తెలిపింది. గత అనేక సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ బీసీ కార్పొరేషన్లలో అమలవుతున్న విధివిధానాలనే రాజీవ్ యువ వికాసంలో చేర్చింది.పైగా గతంలో యూనిట్ కాస్ట్ 10 లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉండగా ఈ పథకంలో నాలుగు లక్షల వరకే రుణ సౌకర్యాలు కల్పించడం అన్యాయం అన్నారు,రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కార్పొరేషన్లలో పెండింగ్ లో ఉన్న రుణాలను తక్షణం విడుదల చేసి చెక్కుల రూపంలో సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు వారి ఖాతాలో జమ చేయాలి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నిరుద్యోగులు అందరికీ రాజీవ్ యువ వికాసం పథకం వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాస పథకం యూనిట్లను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డులు ఇస్తామంటే చాలామంది తల్లిదండ్రుల నుంచి విడిగా నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోగా, పాత రేషన్ కార్డులో ఉన్న పేర్లను కూడా తొలగించడంతో రాజీవ్ యువ వికాస పథకం కోసం అప్లికేషన్లో రేషన్ కార్డు జత చేయాలని ప్రభుత్వం ఆదేశాలు చాలామంది రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రేషన్ కార్డు కావాలని దరఖాస్తు చేసుకున్న వాళ్లందరికీ పథకం వర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.

# క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

## - జాగ్రత్తలు పాటించండి

## - క్షయ వ్యాధిని నిర్మూలించండి: డాక్టర్ శిరీష

**కామేపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:**

ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శిరీష ఆధ్వర్యంలో స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినీలకు టీబీ వ్యాధిపై సోమవారం అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ శిరీష మాట్లాడుతూ టీబీ వ్యాధి అంటువ్యాధి అని అది బ్యాక్టీరియా ద్వారా ఒకరి నుండి మరొకరికి సంక్రమిస్తుందని తెలిపారు.ఎవరికైనా రెండు వారాలకు మించి దగ్గు ఉన్నచో ప్రభుత్వ వైద్యశాలలో తెమడ పరీక్ష చేయించుకోవాలని కోరారు.టీబి వ్యాధి ఉందని నిర్ధారణ అయితే ఆరు



నెలలు కచ్చితంగా మందులు వాడవలసి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తనూష , హెచ్ ఇ వో వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్వైజర్లు రాధాకృష్ణ,లక్ష్మి, సిబ్బంది జి.తిరుమల రావు, ఉషారాణి, పుష్పలత, ఆశ వర్కర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక పరిరక్షణ చేపట్టాలి

## - పశువుల వ్యర్థాలతో కుంగుతున్న సమాధులు

## - అధికారులకు వినతి

**కారేపల్లి మార్చి 24 ప్రభాతవార్త :**

స్మశాన వాటిక సమీపంలో డైరీ ఫార్మ్ ఏర్పాటుచేసి వాటికి సంబంధించిన వ్యర్థాలను కాలువలు తీసి సంబంధిత యజమాని వదిలివేయడంతో మా పూర్వీకుల సమాధులు కుంగిపోతున్నాయని తెలుపుతూగత కొన్ని సంవత్సరాలుగా మేము ఉపయోగిస్తున్న దళిత స్మశాన వాటికకు రక్షణ కల్పించాలని కారేపల్లి భారత్ నగర్ కాలనీ వాసులు అధికారులకు విన్నవించారు.అందుకు సంబంధించిన వినతి పత్రాలను సోమవారం కాలనీవాసులతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి,మండల పంచాయతీ అధికారి,మండల నీటిపారుదల శాఖ అధికారి,గ్రామపంచాయతీ కార్యదర్శిలను కలిసి సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం స్థానిక సంత సమీపంలో గల కళ్యాణ మండపం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భారత్ నగర్ కాలనీ వాసులు మాట్లాడుతూ.... సుబ్బయ్య కుంట సమీపంలో పూర్వం నుండి దళితులస్మశాన వాటికను ఏర్పాటు చేసుకునేందుకు స్థలం కేటాయించడం జరిగిందన్నారు.దళిత స్మశానవాటికలో ఆచారం ప్రకారం మా కుటుంబాలలో మరణించిన వారిని ఖననం చేసి సమాధులు నిర్మించుకుంటూ రావడం జరుగుతుందన్నారు.ఇటీవల ఈ స్మశాన వాటికకు సమీపంలో డైరీ ఫార్మ్(పాడి గేదెల పెంపకం) ఏర్పాటు చేసినట్లు



తెలిపారు.దీంతో వ్యర్థాలు స్మశాన వాటికలోకి రావడం వల్ల సమాధులు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువు శిఖం హద్దులను,స్మశాన వాటిక హద్దులను నిర్ణయించి,డైరీ ఫామ్ నుంచి వచ్చే మురుగునీరు రాకుండా ప్రత్యామ్నాయం కల్పించి,స్మశాన వాటికకు రక్షణ కల్పించాలని అధికారులను వేడుకున్నారు.ఈ సమావేశంలో కాలనీ పెద్దలు తలారి దేవ ప్రకాష్,మైపా నరసయ్య,మైపా పీరయ్య,సోమందల రాములు,చెవుల శ్రీను,వెంకటాద్రి,తులసి మొక్క శ్రీరాములు,సోమందల నాగరాజు,చెవుల చందు,తడికమల్ల భద్రం,మేదరి ప్రతాప్,ఎల్లంకి పిచ్చయ్య,తలారి అనిల్,ఆదేర్ల బాలకృష్ణ,మేదరి రాజా తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ఉపాధి హామీ పనులపై నేడు ఓపెన్ ఫారం

**కారేపల్లి మార్చి 24 ప్రభాతవార్త :**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి మంగళవారం ప్రజా వేదిక( ఓపెన్ ఫారం )నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జి సురేంద్ర తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మాట్లాడుతూ ఏప్రిల్ ఒకటి 2023 సంవత్సరం నుండి ఏప్రిల్ 2024 సంవత్సర కాలం మధ్య పంచాయతీలలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి ఓపెన్ ఫారం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్చి 15 నుండి గ్రామాల్లో పనులకు నిర్వహణ ఇతర అంశాలను సామాజిక తనిఖీ బృందం పరిశీలించిం నివేదికలు తయారు చేసినట్టు తెలిపారు. ఆయా పనులు అంశాలపై ప్రజా వేదిక లో జిల్లా అధికారుల సమక్షంలో నివేదికలు సమర్పించనున్నట్లు తెలిపారు. పనుల పరిశీలనలో గుర్తించిన అంశాలపై సమీక్ష నిర్వహించి సంబంధిత బాధ్యులపై చర్యలు తీసుకుంటారన్నారు. ఈజీఎస్ సంబంధిత శాఖల సిబ్బంది పూర్తి సమాచారంతో హాజరుకావాలని కోరారు.

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

**కామేపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం పింజరమడుగు గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సోమవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులను ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షు లు పాటిబండ్ల ప్రసాద్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు పగిడిపల్లి ప్రభాకర్ మాదిగ, పింజరమడుగు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సభ్యులు పుట్టల వెంకటేష్, గద్దపాటి నాగరాజు, చిప్పలపల్లి మధు, మునగాలే టి ముత్తయ్య, తోటపల్లి నరేష్, చిప్పలపల్లి అజిత్, కర్రీ దేవా, తగరం అఖిల్, మార్కా పూడి మహేష్, నాతర్ల దిలీప్, కొండ్రు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సిసియల్స్ మంజూరు చేయాలి : యుటియఫ్

**కామేపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:**



సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా మండలంలో సర్వే కార్యక్రమం లో ప్రభుత్వ సెలవు దినాలలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సి సి యల్స్ మంజూరు చేయాలని టి యస్ యు టి యఫ్ కామేపల్లి మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి నల్లమోతు శ్రీనివాసరావు,జక్కుల వెంకటేశ్వర్లు మండల విద్యా శాఖ అధికారి జి.వెంకట్ కు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు.

## కల్లూరు జామే మస్జీద్‌లో ఇఫ్తార్ విందు

**- కమిటీ సదర్ హానీఫ్, మరికొందరు దాతల సహకారంతో ఇఫ్తార్ విందు**

**- సుమారు 2000 మంది ముస్లింలకు ఇఫ్తార్ విందు**

**- అతిథులుగా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందర్రావు**

*కల్లూరు, మార్చి 24, ప్రభాతవార్త:*

రంజాన్ పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని కల్లూరు పట్టణంలోని గల జామే మస్జీద్ నందు 22 రోజులు గా ఉపవాసం ఉంటున్న సుమారు రెండువేల ముస్లీమ్ సోదరులకు సోమవారం జామే మస్జీద్ కమిటీ సదర్ మహమ్మద్ హనీఫ్, ఇతర దాతల సహాయంతో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జామే మస్జీద్ కమిటీ సదర్ హనీఫ్ మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలు, ముస్లిమేతరులు అందరూ సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని , ఆ అల్లా అందరినీ కాపాడాలని కోరుకుంటూ ప్రార్థనలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా కాంగ్రెస్ నాయకులు, ఆర్యవైశ్య జిల్లా మహాసభల అధ్యక్షులు పసుమర్తి చందర్ రావు హాజరై ముస్లిం సోదరులకు రంజాన్ ఉపవాస దీక్ష పరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ సభ్యులు షేక్ బాజీ, షేక్ మహబూబ్ అలీ, చాన్ పాషా, ఆసిఫ్, ఖాలిద్ , హైమత్ , యూసుఫ్ , కాంగ్రెస్ నాయకులు యాస శ్రీకాంత్, బాలయ్య, ఖమ్మంపాటి వీరస్వామి, కొత్తపల్లి వెంకటేశ్వర్లు (కెవి), బొల్లం ఉపేందర్, ఖమ్మంపాటి శ్రీనివాసరావు, ఉబ్బన రాంబాబు, ప్రవీణ్ తదితరులు హాజరయ్యారు.

## ప్రతి వికలాంగునికి రుణ సౌకర్యం కల్పించాలి

**- సిపిఎం నాయకుల డిమాండ్**

**- మండల పరిషత్ కార్యాలయం వద్ద వికలాంగుల ఆందోళన**

*పెనుబల్లి, మార్చి 24, ప్రభాతవార్త:*

అధికారుల నిర్లక్ష్యం వలన పెనుబల్లి మండల వ్యాప్తంగా ఉన్న వికలాంగులు ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం ప్రకటించిన రుణ సౌకర్యం తక్షణమే వికలాంగులందరికీ కల్పించాలని సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు, సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు డిమాండ్ చేశారు. సోమవారం పెనుబల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో పెనుబల్లి మండల వ్యాప్తంగా ఉన్న 246 మంది. వికలాంగులు ఆందోళన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారపక్షం వారు వ్యవహరిస్తున్న తీరు, అధికారులు వ్యవహరిస్తున్న తీరు, పెనుబల్లి మండలంలోని వికలాంగులను చాలా ఇబ్బంది గురి చేస్తుందని ఆవేదన



వ్యక్తం చేశారు. భవిష్యత్తు కాలంలో ఇటువంటివి జరిగితే మరింత ఉధృతమైన పోరాటాలకు సిద్ధం చేస్తామని అన్నారు. పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వాలని, కనీసం బ్యాంకు ద్వారానైనా ప్రతి ఒక్కరికి లక్ష రూపాయలు లోన్లు ఇవ్వాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తడికమళ్ళ చిరంజీవి,నల్లమల్ల అరుణ ప్రతాప్, కలకోట అప్పారావు, కలకోట చిన్న వెంకటేశ్వర్లు, దివ్యాంగులు నాగేశ్వరి, ప్రసాద్, రంగమ్మ, మారేషు, లక్ష్మీ, సీతారాం, తదితరులు నాయకత్వం వహించారు.

## చెన్నూరు గ్రామ రైతులకు మట్టా దయానంద్ కృతజ్ఞతలు



*కల్లూరు, మార్చి 24, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సత్తుపల్లి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో అందించిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను కల్లూరు మండలంలోని చెన్నూరు గ్రామంలో నిర్మించడానికి సుమారు 25 ఎకరాలు భూమిని అందిస్తున్న చెన్నూరు గ్రామ రైతులకు సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ప్రత్యేకంగా కలుసుకొని పేరుపేరునా చెన్నూరు గ్రామ రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ముఖ్యమంత్రి తో మరియు రాష్ట్ర మంత్రి బట్టి, తుమ్మల, పొంగులేటి లతో మాట్లాడి అతి త్వరలోనే శంకుస్థాపన చేసుకుందామని చెన్నూరు గ్రామ రైతు సోదరులకు, చెన్నూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ , ప్రభుత్వ అధికారులు, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి ఎఎంసి దోమ ఆనంద్, చెన్నూరు గ్రామ రైతు సోదరులు, సీనియర్ నాయకులు పసుమర్తి చందర్రావు మరియు కల్లూరు మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పిట్ సెక్రెటరీ

*సత్తుపల్లి మార్చి 24 ప్రభాతవార్త :*



సత్తుపల్లి జే వి ఆర్ ఓ సి నందు తెలంగాణ రాష్ట్ర కనీస వేతన మండల చైర్మన్ ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జనక ప్రసాద్ నాయకత్వంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల ప్రకారం ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ వర్గీకరణ మరియు బిసి ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదం జరిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,ఖమ్మం జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరావు పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి ఎంపీ ఆర్ రఘురాంరెడ్డి సత్తుపల్లి ఏరియా ముద్దుబిడ్డ ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ గార్లకు అభివందనాలు తెలుపుతూ జేవిఆర్ఓసి నందు ఐ ఎన్ టి యు సి ఫిట్ సెక్రటరీ ఎన్. రామారావు ఆధ్వర్యంలో సోమవారంపాలాభిషేకం చేయటం జరిగినది. ఈ కార్యక్రమానికి ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ సభ్యులు తీగల క్రాంతి కుమార్ కాసర్ల సమ్మయ్య అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు కోటేశ్వరరావు రెడ్డి సురేష్ పొట్టి కిరణ్ రషీద్ రామ్సింగ్ బాలకృష్ణ సురేష్ ఐ రమేష్ ప్రసన్న మహేష్ రామ్ చందర్ నరేందర్ ఖలీల్ శ్రీను రాంప్రసాద్ షట్టర్క్ బాబు తిరుమల రావు రాజు మరియు ఐఎన్టీయూసీ బృందం జేవిఆర్ ఉద్యోగులు పాల్గొనడం జరిగినది.




## సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్

**- ప్రభుత్వం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్**

*పెనుబల్లి, మార్చి 24, ప్రభాతవార్త:*



సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. బిసి ల చిరకాల వాంఛ విద్య, ఉద్యోగ మరియు స్థానిక సంస్థ ల ఎన్నికల్లో బిసి లకు 42 రిజెర్వేషన్ లు పెంపు పై కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ లో తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ మరియు బిసి సంఘాల ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పులాభిషేకం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీలు మాత్రమే కాకుండా మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని తెలిపారు. నిత్యం ప్రజల్లోనే నేను, నా భార్య ఎమ్మెల్యే మట్టా రాగమయి ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రజలకు అందుబాటులో ఉంటున్నాము అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందిస్తాము అన్నారు. ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ యువతకు "రాజీవ్ యువ వికాసం " కార్పొరేషన్ ద్వారా 6 వేలు కోట్ల రూపాయలు తో చేయూత త్వరలో అందుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు, పెనుబల్లి ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు పెనుబల్లి మండలం ఎస్సి, బీసీ, మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీపీ భార్య దశదినకర్మలకు హాజరైన డాక్టర్ మట్ట

*సత్తుపల్లి మార్చ్ 24 ప్రభాతవార్త :*



సత్తుపల్లి మండలంకాకర్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు సతీమణి కీ"శే"చల్లారి సక్కుబాయి దశదిన కర్మకు సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్ హాజరై వారి చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కల్లూరు ఏఎంసి చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయుకులు,గ్రామ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..

## తల్లాడ ప్రాథమిక ఆసుపత్రి సిబ్బందికి అవార్డుల పంట





*తల్లాడ, మార్చి 24 , ప్రభాతవార్త*

ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా ఖమ్మం క్షయ నివారణ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతిబాయి, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ సుబ్బారావు చేతుల మీదుగా తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అవార్డుల



పంట పండింది. ఉత్తమ వైద్యాధికారిగా డాక్టర్ ఐ. రత్న మనోహర్, ఉత్తమ నోడల్ అధికారిగా సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య, ఉత్తమ ఆశా కార్యకర్తగా ఏ. శాంతమ్మలను ఎంపిక చేస్తూ అవార్డులు అందజేశారు. ఖమ్మంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్తమ సేవలందించినందుకు గాను ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులకు ఉత్తమ అవార్డులకు ఎంపిక చేసి జిల్లా అధికారుల నుండి ప్రశంసా పత్రాలను అందుకున్నారు. విధి నిర్వహణలో నికచ్చిగా పనిచేయడంలో వైద్య సిబ్బంది కృషిని జిల్లా అధికారులు గుర్తించడంతో కల్లూరు డివిజన్‌లోని తల్లాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మూడు అవార్డులు దక్కాయి. ఈ సందర్భంగా సిహెచ్‌ఓ జి. భాస్కర్, సిబ్బంది అభినందనలు తెలిపారు.

## రేపు మహిళలకు జాబ్ మేళా నిర్వహణ
## జిల్లా ఉపాధి అధికారిణి మాధవి

### డిగ్రీ అర్హత గల మహిళలు మాత్రమే జాబ్ మేళాకు హాజరు కావాలి

*ఖమ్మం, మార్చి 24, ప్రభాత వార్త:*

జిల్లాలోని నిరుద్యోగ మహిళలకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 26న బుధవారం ఉదయం 10.00 గంటలకు తనికెళ్ల తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల డిగ్రీ కళాశాల (కేరాఫ్ లక్ష్య ఇంజనీరింగ్ కళాశాల, ఖమ్మం) నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్, విజయవాడ లో పని చేసే విధంగా ఫాక్స్ కాన్, సెన్సా కోర్, ఆల్ఫా, భారత్ బయో టెక్, శిందర్, లైఫ్ సర్కిల్ హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, ఎలాన్సర్ ఐటీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, జస్ట్ ఇన్ ఫౌండేషన్, సీతారం స్పిన్నర్స్ ప్రైవేటు లిమిటెడ్, జి ఎం.ఆర్. ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్, ఎంపవర్మెంట్ సర్వీసెస్, క్రీం స్టోన్ కంపెనీలలో పని చేయుటకు 1830 సంవత్సరాల వయస్సు గల డిగ్రీ పాసైన మహిళలు అర్హులని, ఎంపికైన వారికి వేతనం 12 వేల నుండి 18 వేల వరకు ఉంటుందని అన్నారు.మొత్తం దాదాపు 1370 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో మహిళలు జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## హుజూర్ నగర్ 19 వార్డులో ఇఫ్తార్ విందు



*హుజూర్‌నగర్ టౌన్, మార్చి 24, ప్రభాతవార్త :*

హుజూర్ నగర్ పట్టణంలోని మున్సిపాలిటీ 19 వార్డు శ్రీనగర్ కాలనీలో గల మజీదే తాహిర్ అలీ లో మాజీ కౌన్సిలర్ అట్లూరి మంజుల హరిబాబు ఆధ్వర్యం లో ఉపవాస దీక్ష ఉంటున్న ము స్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రె స్ నాయకుడు అట్లూరి హరిబా బు మాట్లాడుతూ ఉపవాస దీక్ష ఉంటున్న ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విం దు ఇవ్వడం ఎంతో సంతోషం గా ఉందన్నారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ మాస శుభా కాంక్షలు తెలిపారు. రంజాన్ పం డుగను కుటుంబ సభ్యులతో సంతోషంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ము స్లిం నాయకులు సయ్యద్ రఫీ మహబూబ్ జానీ, ఖాజా, నాయ కులు చిలక రాజు లింగయ్య ఆకుకూరి రమేష్, వెంకట్ రాజు, ములకలపల్లి సీతయ్య, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఆశ కార్యకర్తల ముందస్తుగా అరెస్టు

*నేలకొండపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:*



ఆశ కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేయాలని, ఫిక స్డ్ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సోమవారం చలో హైదరాబాద్ కార్యక్రమంకు బయలుదేరిన ఆశ కార్యకర్తలను, సిపిఎం నాయ కు ల ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. అశ కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి తీవ్రంగా ఖండించారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సూరేపల్లి జ్యోతి, మండగల అధ్యఓఉరాలు భాణోత్ విజయ, కార్యదర్శి గార్లపాటి జ్యోతి, నాయకులు దరావత్ అరుణ, కుక్కల రమణ, సుభద్ర, రమాదేవి, మరియమ్మ, సుజాత, ఉమారాణి, శైలజ, సుశీల తదితరులు ఉన్నారు.

## నేటి ధర్నాను జయప్రదం చేయండి

*నేలకొండపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:*

ఈ నెల 25వ తేదీన నేలకొండపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జరుగనున్న ధర్నాను జయప్రదం చేయాలని నేలకొండపల్లి పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ పిలుపు నిచ్చారు. ఈ ధర్నా ఆంధోళన కార్యక్రమంను విజయవంతం చేయాలని కోరుతూ సోమవారం ఆయన నేలకొండపల్లి, ఆచార్లగూడెం, నాచేపల్లి గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు గుత్తా లక్ష్మీనర్సయ్య, అమరబోయిన బిక్షమయ్య, ఆచార్లగూడెం గ్రామ సిపిఎంశాఖ కార్యదర్శి మార్తి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## పాలకమండలి మాట పట్టించుకోని ఈవో..

### శివాలయంలో భక్తుల అరిగో -గంటల కొద్ది నిరీక్షిస్తున్న భక్తులు



*కూసుమంచి, మార్చి23 (ప్రభాతవార్త) :*

కాకతీయుల కాలంనాటి పురాతన శివాలయం కూసుమంచి గణపేశ్వరాలయం. పెద్ద శివలింగం ఇక్కడి ప్రత్యేకత. ఇంతటి ప్రాశస్తం ఉన్న శివాలయం ఖ్యాతి ఆలయ కార్యనిర్వహణాధికారి అనాలోచిత నిర్ణయాల వల్ల అభాసుపాలవుతుంది. అందుకు తార్కాణం సోమవారం జరిగిన సంఘటన ప్రత్యక్ష సాక్ష్యం. పరిసర గ్రామం నుంచి ఓ భక్తుడు నూతన ద్విచక్రవాహనం కొనుగోలు చేసి, తనకు అత్యంత ప్రీతిపాత్రమైన శివుని సన్నిధిలో వాహన పూజ చేయించుకుందామని ఎంతో కోరికతో వస్తే.. అక్కడ పూజాకార్యక్రమాలు నిర్వహించే అర్చకుడు లేక సుమారు రెండుమూడు గంటలు నిరీక్షించాల్సిన పరిస్థితి దాపురించింది. ఇట్లాంటి పరిస్థితి రాకుండా ఉండాలనే ప్రధాన అర్చకునికి సహాయంగా మరో అర్చ కున్ని ఏర్పాటు చేయాలని పాలక మండలిసభ్యులు, గ్రామప్రజలు సమావే శాలలో విన్నవించినా ఆలయ ముఖ్యకార్యనిర్వహణాధికారి కాముని శ్రీకాంత్ కనీసం పట్టించుకోకపోవడంతోనే భక్తులు ఇబ్బందులు పడుతు న్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. పాలకమండలి సభ్యులు చెప్పినా, గ్రామస్తులు ఇబ్బందిని తనకు వివరించినా ఈవో పట్టించుకోకుండా తన ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తు భక్తుల మనోభావాలను కించపరుస్తున్న ఈవో తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా దేవాదాయ శాఖ ఖమ్మంజిల్లా అసిస్టెంట్ కమీషనర్ కు ఫిర్యాదు చేయను న్నట్లు భక్తులు, గ్రామస్తులు సిద్ధమవుతున్నారు. ఆలయ కార్యనిర్వహణా ధికారి శ్రీకాంత్ ను వివరణ కోరగా ఆలయంలో పూజారి అవసరం ఉన్నమాట వాస్తవం. అందుకు మార్చి తరువాత ఏప్రిల్ లో ప్రతిపాదనలు పంపిస్తాం. దేవాదాయశాఖ నుంచి ఉత్వర్వులు రాగానే అర్చకున్ని నియమిస్తామని సమాధానం ఇచ్చారు.

## భార్య మందలించడంతో కనిపించని భర్త

*మిర్యాలగూడ, మార్చి 24 ప్రభాతవార్త*

మద్యం తాగుతున్నావు అంటూ భర్తను భార్య మందలించడంతో అతను వెళ్లిపోయిన ఘటన సోమవారంమిర్యాలగూడ మండలం అవంతీపురంలో చోటు చేసుకుంది. ఎస్ఐ లక్ష్మయ్య తెలిపిన వివరాల ప్రకారం పర్వతం రమణ, యశోదలు భార్యభర్తలు. ఈనెల 18న మద్యం తాగి ఇంటికి వచ్చిన భర్తను భార్య నిలదీసింది. దీంతో అదే రోజు అర్ధరాత్రి రమణ చెప్పకుండా ఇంటి నుండి మాయం అయిపోయాడు. బంధువుల ఇళ్లలో వెతికినప్పటికీ అచూకీ లభించకపోవడంతో సోమవారం యశోద




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## క్షయ వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా పని చేయాలి



*నేలకొండపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:*

క్షయ వ్యాధి నిర్మూలనే ధ్యేయంగా పని చేయాలని ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ పిలుపు నిచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవంను పురస్కరించుకుని సోమవారం ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం నందు ఆయన వైద్య సిబ్బందితో క్షయ వ్యాధి నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. డాక్టర్ రచ్చ మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలన గురించి దిశా నిర్దేశం చేసారు. క్షయ వ్యాధి రోగులను గుర్తించి వెంటనే తగిన వైద్యం అందచేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరిండెంట్ డాక్టర్ ఎస్.మంగళ, వైద్యాధికారి డాక్టర్ బి.అర్జున్‌గౌతమ్, టిబి ట్రీట్మెంట్ సూపర్‌వైజర్ దేవయ్య, టిబి ల్యాబ్ సూపర్‌వైజర్ మహేష్, టిబి నోడల్ పర్సన్ బి.వీరన్న, హెచ్ఇవో ఎస్.చంద్రశేఖర్, ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనీల్‌కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రయివేట్ అంబులెన్స్ ప్రారంభం

*నేలకొండపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:*



సదాశివపురం గ్రామంకు చెందిన నిరుద్యోగ యువకుడు నోచిన కార్తిక్ స్వయం ఉపాధి కోసం ప్రయివేట్‌గా కొనుగోలు చేసి తెచ్చుకున్న నూతన అంబులెన్స్ వాహనంను సోమవారం ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండల కాంగ్రేస్ పార్టీ నాయకుడు, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు ప్రారంభించారు. . ఈ కార్యక్రమంలో కాంగ్రేస్, బిఆర్ఎస్, సిపిఐ పార్టీల నాయకులు, సదాశివపురం గ్రామస్తులు పాల్గొన్నారు.

## సామాజిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన కాయకల్ప బృందం



*నేలకొండపల్లి, మార్చి 24 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి లోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంను సోమవారం కాయకల్ప పీర్ అస్సెస్మెంట్ బృందం సందర్శించింది. హాస్పిటల్‌లో రోగులకు అందచేస్తున్న వివిద రకాల వైద్య సేవలు, ఇతర సౌకర్యాల పై ఆబృందం అడిగి తెలుసుకున్నారు. హాస్పిటల్ నిర్వహణ, ఉతర ఉన్నత ప్రమాణాల తీరును బృందం చూసి సంతృప్తిని వ్యక్తం చేసారు. హాస్పిటల్‌ను సందర్శించిన కాయకల్ప అస్సెస్మెంట్ బృందంకు స్దానిక సిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కే.రాజేష్ హాస్పిటల్‌కు వచ్చే రోగులకు అందచేస్తున్న వైద్య సేవలను వివరించి చెప్పారు. హాస్పిటల్ లోని అన్ని విభాగాలను కాయకల్ప బృందం సందర్శించి పరిశీలించారు. ఈ కాయకల్ప అస్సెస్మెంట్ బృందంలో డాక్టర్ సాయివర్ధన్, సీనియర్ నర్సింగ్ అధికారి శైలజ, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఇల్లందులో దరఖాస్తుల గల్లంతు ?

## -కనిపించని కళ్యాణలక్ష్మి అప్లికేషన్లు -ఇల్లందు తహశీల్దార్ కార్యాలయంలో గందరగోళం
## -సాంకేతిక కారణాలే అంటున్న సిబ్బంది -ఇది నిజమేనంటున్న లబ్ధిదారులు

**ఇల్లందు రూరల్/ప్రభాతవార్త**

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి దరఖాస్తులు మాయమైనట్లు కొందరు బాధితులు ఆరోపిస్తున్నారు. ఉప్పరి సంధ్య అనే దరఖాస్తుదారు ప్రభాతవార్తతో ఫోన్‌లో మాట్లాడుతూ ఈ విషయాన్ని సోమవారం ధృవీకరించారు. మీరు గతంలో పెట్టిన దరఖాస్తులు కనిపించడంలేదని, అందువల్ల తిరిగి మళ్ళీ సమర్పించాలని తనను అడిగారని సంధ్య వివరించారు. చాలామంది చెప్పడంలేదుగానీ అందరిదీ ఇదే బాధగా కనిపిస్తున్నది. గడచిన ఏడేనిమిది నెల్లుగా కార్యాలయం చుట్టూ శాంక్షన్స్ కోసం తిరుగుతున్న సందర్భంలో ఈ విషయం బయటపడిందంటున్నారు. గడచిన ఆర్ధిక సంవత్సరంలో ఈ కార్యాలయంలో మొత్తం 60 మంది ఈ లబ్ధికోసం అప్లికేషన్లు పెట్టుకుంటే ఆ మొత్తం గల్లంతైనట్లు ఓ సమాచారం. ఐతే బాధితుల ఆందోళన నేపథ్యంలో ఇందులో 20 రికవరీ అయ్యాయని, తత్తిమా 40 ఆచూకీ ఇప్పటికీ లేదని అంటున్నారు. విషయమేంటో తెలియదు గానీ.,దీంతో ఎవరిదైనా ఏదేని వ్యక్తిగత ప్రయోజనం ముడిపడిఉన్నాదా అనేది తేలాల్సి ఉంది. దానర్ధమేంటంటే ముడుపులు సమర్పించుకున్న వారికి పెద్దపీటేదైనా వేస్తున్నారో తెలియదు. అలా అవకాశం ఉంటుందా అదీ ప్రశార్ధకమే. కాకపోతే ఓ ఉద్యోగి మాత్రం అపనిందలపాలవుతున్నారు. కావాలనే దరఖాస్తుల్ని తప్పించారనే ఆరోపణల్లోని నిజాలేమిటో అధికార యంత్రాంగం నిగ్గు తేల్చాలి. దీనిపై ఆరా తీయాలని ప్రయత్నిస్తే తహశీల్దార్ ఫోనే అటెండ్ కాకపోతే సమాధానం చెప్పేదెవరు. ఐతే ఈ దరఖాస్తుల గల్లంతు వ్యవహారం ఇంతకుమునుపు సిబ్బంది నిర్వాకమని తెలుస్తున్నది. వాళ్ళు ఏం చేశారో తెలియడంలేదుగానీ.,మొత్తం దరఖాస్తులు కనిపించకుండా పోయాయి. తిరిగి కొత్తగా దరఖాస్తులు పెట్టాలంటే అసలే పేద కుటుంబాలు మళ్ళీ ఖర్చు దండగ. పైగా కాలం వృధా. తహశీల్దార్ కార్యాలయానికి ఇవేం పట్టడంలేదు. చాలా తేలిగ్గా తీసుకుంటున్నారు. మీ అప్లికేషన్లు పోయాయి మళ్ళీ సమర్పించండంటూ ఓ ఫోన్‌కాల్ కొట్టిపారేస్తే ఎలా. పేదల బాధల్నికూడా గమనించాలి కదా. దీనిపై సెక్షన్ క్లర్క్ బాలరాజు మాట్లాడుతూ.,కొన్ని సర్టిఫికెట్లు ఒరిజినల్‌వి కావాల్సి వచ్చినందున వాటిని మాత్రమే తిరిగి తీసుకుని రమ్మని చెప్పామని, దరఖాస్తులు గల్లంతైన విమర్శలో నిజంలేదని అన్నారు.

# పూర్తిస్థాయిలో అమలు కాని హామీ

**ఇంకా రుణమాఫీ కాకుండానే అయిందంటున్న మంత్రి**
**రుణమాఫీ కావాల్సింది రూ.1380 కోట్లు**
**రుణమాఫీ పొందాల్సిన రైతులు లక్షా99వేల మంది**

**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:**

అన్నదాతలందరికి రూ.2లక్షల లోపు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చిన ప్రభుత్వం నిలబెట్టుకోలేకపోయింది. ఖమ్మంలో జరిగిన రాష్ట్ర స్థాయి సదస్సులో సిఎం రేవంత్‌రెడ్డి,వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులు సాక్షిగా రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. కానీ జిల్లాలో 50శాతానికి మించి రుణమాఫీ జరగలేదు. రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న రైతులకు ప్రభుత్వం మొండిచెయ్యి చూపింది. జిల్లాలో 7.31లక్షల ఎకరాల్లో 3.51లక్షల మంది వివిధ రకాల పంటలను సాగుచేస్తున్నారు. వారిలో 2లక్షల రుణమాఫీ కేవలం 1.33లక్షల మందికి మాత్రమే రూ.921కోట్ల రుణమాఫీ జరిగింది. జిల్లాలో ఇంకా 1లక్ష 99 వేల మంది రైతులు ఉన్నారు. వారికి ఇంకా రూ.1380కోట్లు నిధులు విడుదల చేయాల్సి ఉంది. ఇంత భారీ మొత్తంలో రైతులకు రుణమాఫీ ఇవ్వాల్సి ఉండగా ప్రభుత్వం సోమవారం జరిగిన అసెంబ్లీ సాక్షిగా రూ.2లక్షల లోపు రుణాలు పొందిన మాఫీ చేసినట్లు ప్రకటించడం పట్ల రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం రూ.2లక్షలకు పైగా బ్యాంకులు సహకార సంస్థల్లో ఉన్న రుణాలను తీర్చుమని రైతులకు విజ్ఞప్తి చేసింది. దీంతో అన్నదాతలు అధిక వడ్డీలకు ఆస్తులు అమ్ముకొని రూ.2లక్షలకు పైగా ఉన్న వివిధ బ్యాంకుల్లో ఉన్న రుణాలను చెల్లించారు.ప్రభుత్వం నుంచి 2లక్షల లోపు రుణమాఫీ ఎప్పుడు జరుగుతుందా అని ఎదురుచూసిన రైతులకు ప్రభుత్వం పిడుగులాంటి చేదు నిజం ప్రకటించింది. రూ.2లక్షల లోపు ఉన్న రైతులందరికి మాఫీ చేసినట్లు ప్రకటించి మాట తప్పింది. జిల్లాలోని 21 మండలాల్లో 3.5లక్షల మంది వివిధ రకాల పంటలను సాగు చేస్తున్నారు. వారిలో 3.32లక్షల మంది రైతులు వివిధ బ్యాంకుల్లో రుణాలు పొంది ఉన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో స్వయాన ఆ పార్టీ నేత రాహుల్‌గాంధీ రూ.2లక్షల లోపు రుణాలు ఉన్న రైతులందరికి అప్పులు మాఫీ చేస్తామని ప్రకటింపచేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మ్యానిఫెస్టోలో సైతం రుణమాఫీ అంశం పేర్కొన్నారు. తీరా మాఫీ సమయానికి వచ్చే సరికి చేయకుండానే పూర్తి చేసినట్లు ప్రకటించడంతో రైతుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లాలో ప్రధానంగా నాగార్జున సాగర్ ఆయకట్టు బేతుపల్లి, పెద్దవాగు, మూకమామిడి, తాలిపేరు, లంకాసాగర్, వైరా రిజర్వాయర్ పాలేరు రిజర్వాయర్ క్రింద ప్రధానంగా వరి, పత్తి, మిరప, మొక్కజొన్న,కంది, పెసర వంటి పంటలను సాగు చేశారు. వీటిలో వరిలో సన్నదాన్యానికి బోనస్ ఇచ్చి ఆదుకున్న ప్రభుత్వం బోనస్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం పూర్తి స్థాయిలో రైతులకు ఇంకా ఇవ్వలేకపోయింది. బోనస్ క్వింటాకు రూ.500 కొరకు జిల్లా రైతులు ఇంకా ఎదురుచూస్తున్నారు. అలాగే పత్తి పంటకు, పలు రకాల తెగుళ్ళ సోకి దెబ్బతినడంతో ఎకరానికి 2,3 క్వింటాళ్లు కూడా రాని దుస్థితి ఏర్పడింది. ఆ పంటలను సాగు చేసిన రైతులకు మార్కెట్ ధర కాదు కదా కనీస ధర లేకపోవడంతో పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయారు. పత్తి రైతుల పరిస్థితి మాదిరిగానే మిరపపంట చేసిన సాగురైతులకు చేదు అనుభవం ఎదురైంది. మొక్క నాటిన దగ్గర నుంచే మిరపకు వైరస్ సోకడంతో రైతులు ఆ వైరస్‌ను తట్టుకోలేక తోటలను వదిలేశారు. ఎకరానికి 50వేల వరకు పెట్టుబడి పెట్టిన 4,5 క్వింటాలకు మించి దిగుబడి రావడం లేదు. మిరప పంట ప్రారంభ దశలో జనవరి నెలలో క్వింటా ఒక్కంటికి 20 వేల నుంచి 22వేలు ధర పలికిన మిర్చి నేడు మార్కెట్‌లో రూ.13వేలకు పడిపోయింది. దీంతో రైతులు కోలుకోలేని దెబ్బతిన్నారు. అలాగే మొక్కజొన్న రైతుల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ఈ పంటకు పచ్చపురుగు సోకడంతో ఆ పచ్చపురుగు సోకి కాండాన్ని తొలిచి వేయడంతో ఈ పంట సాగు చేసిన రైతులు సైతం దెబ్బతిన్నారు. వీటిన్నింటిని అదిగమించి రబీలోనైనా పంటలు సాగు చేసి ఖరీఫ్‌లో చేసిన అప్పులను తీర్చుకుందామనుకున్న రైతులకు తీవ్ర నీటి ఎద్దడి ఏర్పడి ఎండిపోవడంతో కన్నీళ్లే మిగిలాయి. ఈ స్థితిలో హామీ ఇచ్చిన ప్రకారం రూ.2లక్షల లోపు రుణమాఫీ చేస్తామని నమ్మకం పెట్టుకున్న రైతులకు జరగకపోవడంతో ప్రభుత్వం తమను మోసం చేసిందని రైతులు తమ ఆవేశాన్ని వెల్లకక్కుతున్నారు. ఎన్నికల ముందు వాగ్దానాలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక అమలు చేయకపోవడం పట్ల రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా వ్యవసాయంతోపాటు వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులపై జనాభా జీవిస్తున్నారు. ఒక వైపు అప్పుల పాలు కావడం మరోవైపు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కాదు కదా కనీస ధరలు లేకపోవడం రూ.2లక్షల లోపు రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోకపోవడంతో అన్నదాతలు తమ ఆక్రోశాన్ని వెల్లగక్కుతున్నారు.

వివిధ బ్యాంకుల్లో ఉన్న రుణాలను మంత్రులు మాట విని అధిక వడ్డీలకు తెచ్చి చెల్లించామని ఇప్పుడు రుణమాఫీ కాకపోవడంతో తమ పరిస్థితి ముందు గోయ్యి వెనుక నుయ్యి లాగా తయారైందని రైతులు ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని వివిధ రైతు సంఘాలు, రాజకీయ పక్షాలు కోరుతున్నారు.

**జిల్లాలో సాగు విస్తీర్ణం -73,1324**
**సాగు చేసే రైతుల సంఖ్య -35,1592**
**రుణమాఫీ పొందిన రైతులు -1,33,035**
**రుణమాఫీ పొందని రైతులు- 1,99,552**
**రుణమాఫీకి విడుదల చేసిన నిధులు -రూ.921కోట్లు**
**ఇంకా రుణమాఫీకి రావాల్సిన నిధులు -రూ.1,380 కోట్లు**

# వెంటరే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి



**కోదాడ, మార్చ్ 24, ప్రభాతవార్త:**

యాసంగిలో సాగుచేసిన వరి కోతలు ప్రారంభ మైనందున గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రా లను ప్రారంభిం చాలని వ సత్యనారా యణ కోరారు. కేంద్రాలను సకాలంలో ప్రారంభించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఎప్పటికప్పుడు దిగుమతి చేసుకొని గోడౌన్స్కు తరలించాలని రైతులకు ఇవ్వాల్సిన మద్దతు ధర ప్రకారం పైకాన్ని ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.గ్రామాల్లో దాన్యము కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం అవసరమన్నారు. రైతులు మార్కెట్కు తరలించాలంటే సౌకర్యము లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున గ్రామాల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలన్నారు. అధికారులు ఇప్పటినుంచే చర్యలు చేపట్టాలన్నారు.

# ప్రైవేట్ ఆస్పత్రులకు వైద్యశాఖ హెచ్చరికలు

**లిఫ్ట్‌లు,ఫైర్‌సెఫ్టి ఆస్పత్రుల పనితీరుపై సర్కులర్ జారీ**
**వార్త కథనానికి స్పందించిన వైద్యఆరోగ్యశాఖ**

**ఖమ్మం ప్రభాతవార్త:**

జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేట్ ఆస్పత్రుల పనితీరుపై జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఎట్టకేలకు కొరఢా ఝులిపించే పనిలో నిమగ్నమైంది. వార్త దినపత్రికలోసోమవారం"దారితప్పిన వైద్య ఆరోగ్య శాఖ" గాలికివదిలిన అడ్మినిస్టేషన్ వసూళ్లపైనే దృష్టంతా అనే కథనాన్ని ప్రము ఖంగా ప్రచురించిన కథనానికి డియం అండ్ హెచ్‌వో డాక్టర్ బి.కళావతిపై డిప్యూటి డియం అండ్‌హెచ్‌వో డాక్టర్ సైదులు స్పందించారు. ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహకులకు సోమవారం సర్కులర్లను జారీ చేశారు. ఇకపై ఖచ్చితంగా 2025 ప్రభుత్వ నిబంధనల మేరకు ఆస్పత్రులు అనుమతులు తీసుకొని నిర్వహించాలని ఫైర్ సెఫ్టీ లిఫ్ట్ నిర్మాణాలకు తప్పనిసరిగా నాణ్యతతో కూడిన నిర్మాణాలు దానికి సంబంధించిన అనుమతులు తీసుకోవాలని లిఫ్ట్ నిర్మాణాలలో ఎటువంటి తేడాలు వచ్చి లిఫ్ట్‌ల భారీన పడి ప్రమాదాలకు గురైన లేదా ఎవ౦౧నా చనిపోయిన అందుకు ఆస్పత్రులు నిర్వహకులు బాధ్యత వహిం చాల్సి ఉంటుందని గతంలో తీసుకున్న అనుమ తులకు రెన్యువల్ చేయిస్తూ 2025 నిబంధనల మేరకు తప్పనిసరిగా ఆయా నిబంధనలతో కూడిన సర్టిఫికేట్లను పొందాలని సర్కులర్ జారీ చేశారు. గత కొంత కాలంగా ఖమ్మం కేంద్రంగా కొన్ని ఆస్పత్రుల్లో లిఫ్ట్ ప్రమాదాలకు గురై మృత్యు వాత పడ్డారు.





పలు ఆసు పత్రులల్లో లిఫ్ట్ పనిచేయడం లేదు. మరికొన్ని ఆస్పత్రుల్లో డోర్లు, ఆపరేషన్ సిస్టమ్ పనిచేయకపోవడం వల్ల కొన్ని మద్యలోనే నిలిచిపోతున్నాయి. కాలం చెల్లిన లిఫ్ట్‌లు వాడటం వల్ల ప్రమాదాలకు గురవుతున్నాయని వాటి స్థానంలో గుర్తింపు పొం దిన ఐఎస్‌ఐ బ్రాండ్ కల్గిన లిఫ్ట్‌లను వినియో గించాలని సూచించారు. వైద్యఆరోగ్యశాఖ అధికా రులు మేల్కొని ప్రతి ఆస్పత్రులను తనిఖీ చేసే పనిలో నిమగ్నమయ్యారు. వార్త పేపర్‌లో వచ్చి న కథనానికి జిల్లా ఉన్నత స్థాయి అధికారులు వైద్యఆరోగ్యశాఖ పనితీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉండటంతో దిద్దుబాటు చర్యకు వైద్యఆరోగ్యశాఖ అధికారులు దిగారు. ఇకనైనా మేల్కొని ప్రజా శ్రేయస్సు కోసం పనిచేస్తే అదే మంచిదని ప్రజలు భావిస్తున్నారు.

